ప్రజాశక్తి

శనివారం 17 డిసెంబర్ 2022

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

గురువుల అవస్థలు

◆ నేటితో ముగియనున్న బదిలీ దరఖాస్తుల గడువు

◆ ప్రదర్శించని ఖాళీల జాబితా ◆ వీడని సాంకేతిక సమస్యలు

Commissionerate Of School Education, Government of Andhra Pradesh
Teachers Transfers 2022
Online Application Form

ERRORS

• As Per DEO, You Availed Preferential Category in Last 5/8 years Please Contact DEO

NOTE

• Details furnished in the application are final.
Subsequent requests for corrections will not be entertained for wrong filling of application.

ఎనిమిదేళ్లు పూర్తయినా ప్రిఫరెన్షియల్ కేటగిరీ అప్లికేషన్ సబ్మిట్ కాకుండా డిఇఒను సంప్రదించాలని చూపిస్తున్న సాంకేతిక సమస్య

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి

ఉపాధ్యాయుల బదిలీకి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొనే గడువు శనివారంతో ముగియనుంది. కానీ నేటికీ ఏ రకమైన జాబితాలూ ఉపాధ్యాయులకు అందకపోవడంతో వారంతా ఆందోళనకు గురువుతున్నారు. బదిలీ షెడ్యూల్ ప్రకారం ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయ ఖాళీల వివరాలను 12, 13 తేదీల్లో తెలియజేయాల్సివున్నా, ఆ తరహా జాబితాను బహిర్గతం చేయలేదు. దీంతో బదిలీకి ఉపాధ్యాయులు దరఖాస్తులు పెట్టుకొనేందుకు సంకోచిస్తున్న పరిస్థితి ఏర్పడింది. ఉపాధ్యాయ ఖాళీలను విద్యాశాఖ ఇంకా ప్రకటించకపోవడంతో బదిలీ కావాల్సిన ప్రాంతం, పాఠశాల పేరు తెలియక ఉపాధ్యాయులు అవస్థలుపడుతున్నారు. ఉపాధ్యాయ ఖాళీల వివరాలన్నీ పెట్టాలని షెడ్యూల్‌లో ఇచ్చినా, ఖాళీల జాబితా పెట్టలేదు. హేతుబద్ధీకరణలో ఏయే స్కూళ్ల నుంచి ఏయే పోస్టులు, ఏయే మండలాలకు, ఏయే పాఠశాలలకు తరలిపోతున్నాయో అనే విషయం ఇంత వరకూ ఉపా ధ్యాయులకు తెలి యలేదు. హేతుబద్ధీకరణ ప్రక్రియలో ఏర్పడిన మిగులు పోస్టుల్లో ఏయే ఉపాధ్యాయులు హేతుబద్ధీకరణ గుర్రై తప్పనిసరి బదిలీకి వచ్చారో అన్న విషయమూ ఉపాధ్యాయులకు తెలియలేదు. ఆయా జాబితాలను నేటి వరకూ జిల్లా విద్యాశాఖాధికారి వెబ్‌సైట్‌లో పొందు పర్చలేదు. మిగులు పోస్టుల్లో జూనియర్ టీచర్ వెళ్లాలన్న నిబంధన వుంది. అలా వెళ్లాల్సిన జూనియర్ టీచర్ ఎవరనేది లేదా అలా వెళ్లడానికి సమ్మతి తెలియజేసిన జూనియర్, సీనియర్ టీచర్ల ఎవరనేది అధికారులు ఇంకా గుర్తిస్తూనేవున్నారు. ఆ జాబితాను డిఇఒ వెబ్‌సైట్‌లో ప్రదర్శించలేదు. 150 మంది పిల్లల కంటే తక్కువున్న పాఠశాలలకు ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులను తీసేమని విద్యాశాఖ సూచించింది. 150 మంది కంటే ఎక్కువ మంది పిల్లలున్న పాఠశాలలు తక్కువ వుండడంతో, 150 కంటే తక్కువున్న పాఠశాలలకు మళ్లీ వారిని సర్దుబాటు చేయడంతో ఉపాధ్యాయులు గందరగోళానికి గురవుతున్నారు.

ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొనే గడువు శనివారంతో అయిపోతున్నా, ఇప్పటికీ సాంకేతిక సమస్యలు వెంటాడుతూనేవున్నాయి. దీంతో మిగతా 2లో..

స్థానికులతో కలిసి నిరసిస్తున్న సిఐటియు, మత్స్యకార సంఘం నాయకులు

విష వాయువుల లీకేజీని అరికట్టండి

ఫిషరీస్ ఇనిస్టిట్యూట్‌ను నగరానికి దూరంగా తరలించండి
సిపిఎం, ప్రజా సంఘాల డిమాండ్

ప్రజాశక్తి - కలెక్టరేట్ : ఫిషింగ్ హార్బర్‌లోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్ పోస్ట్ హార్వెస్ట్ టెక్నాలజీ అండ్ ట్రైనింగ్ నుంచి విషవాయువులు వెలువడకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని మత్స్యకార, మత్స్యకార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కర్రి శేఖర్‌రావు, సిఐటియు జగదాంబ జోన్ నాయకులు ఎం.సుబ్బారావు డిమాండ్ చేశారు. శుక్రవారం వారు విష వాయువుల బాధిత ప్రాంతంలో పర్యటించి అనంతరం మీడియాతో మాట్లాడారు. గురువారం రాత్రి నిప్‌పాట్ సంస్థ గొడౌన్‌లోని సిలిండర్ నుంచి అమ్మోనియా వాయువు అధిక మొత్తంలో విడుదల కావడంతో ఆ ప్రాంతంలో నివసిస్తున్న సుమారు రెండు వేల మంది మత్స్యకారులకు శ్వాస తీసుకోవడం ఇబ్బందిగా మారిందని, కొందరు మహిళలు, పిల్లలు వాంతులు, విరేచనాలు చేసుకున్నారని తెలిపారు. తక్షణం విషవాయువులు వెలువడకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆ కంపెనీ నుంచి విష వాయువులు వెలువడటం ఇప్పుడే కొత్త కాదని, 40 సంవత్సరాలుగా ఈ సమస్య ఉందని అన్నారు. గురువారం అర్ధరాత్రి విషవాయువులు మిగతా 2లో..

హెల్త్ క్లినిక్ భవనాలకు అదనంగా నిధులు

▶ వార్త 5లో..

బంగారం చోరీ కేసులో నిందితుల అరెస్ట్

▶ వార్త 3లో..

హెచ్‌పిసిఎల్‌లో హక్కుల సాధనకు ఐక్య ఉద్యమాలు

▶ వార్త 8లో..

624వ రోజుకు 'ఉక్కు' జెఎసి దీక్షలు

ప్రజాశక్తి - కలెక్టరేట్ : విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రభుత్వ రంగంలోనే ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ దీనిని ప్రైవేటుపరం చేయొద్దని హెచ్‌పిసిఎల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నాయకులు బి.వెంకటేశులు డిమాండ్ చేశారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద విశాఖ అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల జెఎసి ఆధ్వర్యాన చేపట్టిన దీక్షలు శుక్రవారానికి 624వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో సంఘం మల్కాపురం జోన్ కార్మికులు కూర్చున్నారు. వారినుద్దేశించి ఆయన మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ రావడంతో విశాఖ నగరం ఎంతగానో అభివృద్ధి చెందిందన్నారు. అన్ని సామాజిక తరగతుల వారికి అందులో ఉపాధి లభించిందన్నారు. పరోక్షంగా లక్ష మంది ఉపాధి పొందారన్నారు. అటువంటి సంస్థను ప్రయివేటుపరం చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. దీక్షల్లో వి.నీలయ్య, ఎస్.నాగేశ్వరరావు, వై.ఆనంద్, ఎ.జగదీష్, కె.ఈశ్వరరావు పాల్గొన్నారు.

సేవలు ఘనం.. వేతనాలు నామమాత్రం

కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులపై కనికరం చూపని ప్రభుత్వం

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి

ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా పనిచేస్తున్న కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరించకుండా ప్రభుత్వాలు కపటంగా వ్యవహరిస్తున్నాయి. ఎన్నికల ముందు క్రమబద్ధీకరిస్తామంటూ ఊరించి, తరువాత విస్మరించడం పరిపాటిగా మారింది. కనీస వేతనాలు, సదుపాయాలు కల్పించడంలేదు. సర్వీసును పరిగణనలోకి తీసుకోవడంలేదు. శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేయాల్సిన పోస్టులకు తక్కువ జీతాలు చెల్లించి కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులతో ప్రభుత్వం పనిచేయించుకుంటోంది. ఏళ్ల తరబడి సేవలందిస్తున్నా, తమకు జరుగుతున్న అన్యాయాన్ని కూడా ప్రశ్నించలేని పరిస్థితుల్లో పనిచేస్తున్న వీరికి చేదోడు, వాదోడుగా సిఐటియు నిలబడింది. వేతనాల పెంపు, కొన్ని సదుపాయాలను పోరాడి సాధించుకొనేలా వారిని సంఘటితం చేసింది. సంఘమిచ్చిన బలంతో కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు పోరాటాలు నిర్వహిస్తున్నారు. హక్కుల కోసం పోరాడి సాధించుకోవాలన్న చైతన్యాన్ని సిఐటియు వారికి నేర్పింది. దీంతో వివిధ ప్రభుత్వ శాఖల్లో, వివిధ హోదాల్లో మిగతా 2లో..

నిరసన తెలుపుతున్న కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు (ఫైల్ ఫొటో)

అవినీతిపై టిడిపి కార్పొరేటర్ల నిరసన

ప్రజాశక్తి - కలెక్టరేట్ : జివిఎంసి స్థాయీ సంఘం సమావేశాలు అవినీతికి వేదికగా మారాయని టిడిపి ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు ఆరోపించారు. స్థాయీ సంఘ సమావేశాల పేరుతో అధికార వైసిపి నేతలు చేస్తున్న అవినీతి చర్యలను ఎండగడుతూ శుక్రవారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద టిడిపి కార్పొరేటర్లు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ శుక్రవారం జరిగిన స్థాయీ సంఘ సమావేశం ఎజెండాలో పొందుపరిచిన అంశాలను ప్రస్తావిస్తూ.. ప్రతి సచివాలయానికీ ఒక క్లాప్ వాహనాన్ని కేటాయించారని, అవి కాకుండా 5, 6 జోన్లలో మూడు నెలల కాలానికి చెత్త సేకరణకు అద్దె వాహనాల కోసం రూ.73 లక్షలతో టెండర్లు పిలిచారని, దీని ఆమోదం కోసం స్థాయీ సంఘ సమావేశంలో అంశం చేర్చారన్నారు. స్థాయీ సంఘ సమావేశంలో రూ.50 లక్షలలోపు వాటికి మాత్రమే ఆమోదం తెలపవచ్చన్నారు. రూ.50 లక్షలు దాటితే కౌన్సిల్ సమావేశానికి ఆ అంశాన్ని తీసుకురావాలన్నారు.

మొదటి పేజీ తరువాయి..

గురువుల అవస్థలు

అత్యధిక మంది ఉపాధ్యాయులు బదిలీకి దరఖాస్తు చేసుకోలేకపోయారు. ఉమ్మడి విశాఖపట్నం జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేసినా పరిష్కారం కాకపోవడంతో పాఠశాలల నుంచి ఉపాధ్యాయులు తరలివస్తున్నారు. యువర్ డిటేల్స్ నాట్ ఫౌండ్, ఉపాధ్యాయుడు జాయినింగ్ తేదీకి, ఆన్‌లైన్‌లో చూపిస్తున్న తేదీకి తేడా వుండడం, ప్రిఫరెన్షియల్ పాయింట్లు కనిపించకపోవడం, వేర్వేరు కేటగిరీల్లో పనిచేసిన ఉపాధ్యాయుల పూర్వపు కేటగిరీ కనిపించకపోవడం వంటి సాంకేతిక సమస్యలను ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్నారు. ఒటిపి రాక కొంతమంది ఉపాధ్యాయులు తమ దరఖాస్తు సబ్‌మిట్‌కాక సతమతమవుతున్నారు. ఏయే పాఠశాలలకు ఎన్ని కొత్త పోస్టులు మంజూరయ్యాయన్న విషయం ఇంకా కొలిక్కిరాలేదు. విద్యాశాఖ సిబ్బంది నిర్లక్ష్యం వల్ల ఈ తాత్సారం జరుగుతోందని ఉపాధ్యాయులు వాపోతున్నారు. ఒకపక్క ఇలాంటి సమస్యలతో ఉపాధ్యాయులు బాధపడుతుంటే, మరోపక్క ప్రభుత్వం నిబంధనలన్నీ పక్కనపెట్టి కొంతమంది ఉపాధ్యాయులకు అక్రమ బదిలీ ఆర్డర్లు ఇస్తూవుండడం విమర్శలకు తావిస్తోంది.

గడువు పెంచాలి

ఉపాధ్యాయులు బదిలీకి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొనే గడువు పెంచాలి. టీచర్ల బదిలీకి సవాలక్ష నిబంధనలు పెట్టిన ప్రభుత్వం, ఏ నిబంధనా లేకుండా కొంతమంది అక్రమ బదిలీకి ఆర్డర్లకు రంగం సిద్ధం చేయడం అన్యాయం. నేటికీ ఖాళీల జాబితా, రేషనలైజేషన్‌లో పోతున్న ఉపాధ్యాయుల జాబితా ప్రదర్శించకపోవడం విచారకరం. వెంటనే వీటిని ప్రకటించి దరఖాస్తు చేసుకొనే గడువు పెంచాలి. అడ్డగోలు బదిలీలు ఆపాలి.

గొంది చిన్నబ్బాయి, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి, అనకాపల్లి జిల్లా

సేవలు ఘనం.. వేతనాలు నామమాత్రం

పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు తమను రెగ్యులరైజ్ చేయాలంటూ నిరవధికంగా పోరాడుతున్నారు.

క్రమబద్ధీకరించి, వేతనాలు పెంచాల్సిన ప్రభుత్వం పదేళ్లలోపు సర్వీసు కలిగిన ఉద్యోగులను తొలగిస్తామన్న ఉత్తర్వులతో కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు ఆందోళనకు గురైనప్పుడు, వారి ఉద్యోగ భద్రత కోసం సిఐటియు పోరాడింది. జిల్లాలోని ప్రభుత్వ శాఖలైన విద్య, వైద్య రంగాల్లో పనిచేస్తున్న వారి సమస్యలపై పోరాడి కొన్ని సౌకర్యాలు పొందగలిగేలా చేసింది. సర్వశిక్ష అభియాన్‌లో వివిధ కేడర్లలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలపై నిర్వహించిన ఆందోళనకు నాయకత్వం వహించింది. మినిమం టైమ్ స్కేల్ అమలుచేయాలని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చింది. కెజిబివిల్లో పనిచేస్తున్న టీచింగ్, నాన్‌టీచింగ్ సిబ్బందికి వేతనాల పెంపుపై పనిచేసింది. కనీస వేతనాల పెంపుకు సర్వే నిర్వహించి ఆయా ఉద్యోగుల సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తోంది. డైలీవేజ్, ఎన్ఎంఆర్ జీతాలు, పిఎఫ్ సౌకర్యాలపై పోరాటాలు చేపట్టింది. సచివాలయ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని ప్రభుత్వంపై ఒత్తిడి తేవడంలో ముందుంది.

రెగ్యులర్ చేయాలి

కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను ప్రభుత్వం రెగ్యులర్ చేయాలి. శాశ్వత ఉద్యోగులు పొందుతున్న సౌకర్యాలన్నింటినీ వీరికి వర్తింపజేయాలి. వేతనాలు పెంచాలి. ఇచ్చిన హామీ ప్రకారం క్రమబద్ధీకరణకు వెంటనే చర్యలు చేపట్టాలి. కాలపరిమితి విధించి ఉద్యోగులను తగ్గించాలనే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలి.

వి.శ్రీనివాసరావు, జిల్లా ఛైర్మన్, ఎపి కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఎంప్లాయీస్ అండ్ టీచర్స్,వర్కర్స్ జెఎసి

విష వాయువుల లీకేజీని అరికట్టండి

తీవ్ర స్థాయిలో రావడంతో ఉక్కిరిబిక్కిరి అయిన ప్రజలు ఆందోళనకు దిగారని చెప్పారు. ఆ సమయంలో అక్కడ చేరిన పోలీసులు మత్స్యకారులపై దౌర్జన్యంగా వ్యవహరించాలని అన్నారు. స్థానిక మహిళపై సిఐ దౌర్జన్యం చేయడం దుర్మార్గమన్నారు. శనివారం కంపెనీ ఎదుట ధర్నా నిర్వహిస్తామని తెలిపారు.

ఇనిస్టిట్యూట్‌ను నగరానికి దూరంగా తరలించండి : జగ్గునాయుడు

ఫిషింగ్ హార్బర్ ఎదురుగా ఉన్న నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్ పోస్ట్ హార్వెస్ట్ టెక్నాలజీ అండ్ ట్రైనింగ్ సెంటర్ నుంచి గురువారం రాత్రి విషవాయువులు వెలువడటంతో ప్రజలు తీవ్ర ఆందోళనకు లోనయ్యారని, తక్షణం ఇనిస్టిట్యూట్‌ను నగరానికి దూరంగా తరలించాలని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు డిమాండ్ చేశారు. ఈ ఇనిస్టిట్యూట్ ప్రజల ప్రాణాలను, ఆరోగ్యాలను హరించే విధంగా ఉందన్నారు. ప్రజల ఆవేదనను ప్రభుత్వాధికారులు, పోలీసులు అర్థం చేసుకోవాలన్నారు. సామరస్య పరిష్కారానికి పూనుకోవాలని కోరారు. వాయువుల విడుదల నేపథ్యంలో ఆందోళన చేస్తున్న మహిళపై స్థానిక పోలీసు అధికారి చేయిచేసుకోవడం దుర్మార్గమన్నారు. ఆ అధికారిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేవారు. జిల్లాలో వివిధ పరిశ్రమలు, సంస్థల నుంచి విషవాయువులు లీక్ కావడం, ప్రమాదాలు జరగడం పరిపాటిగా మారిందని తెలిపారు. ప్రమాదం జరిగిన తరువాత ప్రభుత్వం, అధికారులు హడావిడి చేయడం కన్నా ఈ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. రెగ్యులర్‌గా సేఫ్టీ ఆడిట్ జరిపించాలని కోరారు. కాలుష్యం, ప్రమాదకారక యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమాదాల సందర్భంగా వేసిన కమిటీల రిపోర్టులను, చర్యలను బహిరంగ పరచాలన్నారు. అప్పుడే ప్రజల ప్రాణాలకు రక్షణ ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వీడకుంటే ప్రజాప్రతిఘటన తప్పదని హెచ్చరించారు.

రాష్ట్ర ఏకైక రాజధానిగా అమరావతి కొనసాగాలి

మాట్లాడుతున్న బివి.రామ్

ప్రజాశక్తి - కలెక్టరేట్ : రాష్ట్ర ఏకైక రాజధానిగా అమరావతిని కొనసాగించాలని తెలుగు శక్తి అధ్యక్షులు బివి.రామ్ కోరారు. ఈ డిమాండ్‌పై ఢిల్లీలో ఈనెల 17, 18, 19 తేదీల్లో రైతులు నిర్వహిస్తున్న ధర్నాకు ప్రతి ఒక్కరూ సంఘీభావం తెలపాలని విజ్ఞప్తి చేశారు. శుక్రవారం విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్ర నాయకులు మూడు రాజధానులు అంటూ ప్రజల మనోభావాలతో చెలగాటమాడుతున్నారన్నారు. ఉత్తరాంధ్రలోని మంత్రులు బొత్స సత్యనారాయణ, గుడివాడ అమర్‌నాథ్, సీదిరి అప్పలరాజు, బూడి ముత్యాల నాయుడు, ధర్మాన ప్రసాదరావు వీరందరూ జగన్ మెప్పుకోసం తాపత్రయ పడుతున్నారని, నిజంగా ఉత్తరాంధ్రపై వారికి చిత్తశుద్ధి లేదని అన్నారు. ఢిల్లీలో చేపట్టే ధర్నాలో తమ బృందం కూడా పాల్గొంటుందన్నారు. ఢిల్లీకి రాలేని వారు ఎక్కడికక్కడే నిరసన తెలియజేయాలన్నారు. సమావేశంలో టిడిపి విశాఖ పార్లమెంటరీ కమిటీ కార్యదర్శి బోడేపూడి దొరబాబు, 42వ వార్డు అధ్యక్షులు కన్నం వెంకట రమణారావు పాల్గొన్నారు.

3 నుంచి జర్నలిస్టుల ఆటల పోటీలు

ప్రజాశక్తి - కలెక్టరేట్ : వైజాగ్ జర్నలిస్టుల ఫోరం, సిఎంఆర్, విస్టా సంయుక్త ఆధ్వర్యంలో జనవరి 3 నుంచి జర్నలిస్టుల క్రీడా పోటీలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఫోరం అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు తెలిపారు. శుక్రవారం విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా మాదిరిగానే ఈ ఏడాదీ నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు చెప్పారు. జనవరి 3 నుంచి పోర్టు ఇండోర్ స్టేడియంలో ఇండోర్ గేమ్స్ నిర్వహించనున్నామన్నారు. 5 నుంచి పోర్టు క్రికెట్ మైదానంలో జర్నలిస్టుల క్రికెట్ పోటీలు జరుగుతాయన్నారు. ఆయా పోటీల్లో పాల్గొనే జర్నలిస్టులు ఈ నెల 25లోగా డాబాగార్డెన్స్ ప్రెస్‌క్లబ్ కార్యాలయం పనివేళల్లో తమ జాబితాలను అందజేయాలని కోరారు.

అక్రిడేషన్, సంస్థ గుర్తింపు కార్డుల్లో ఏదో ఒకటి విధిగా కలిగి ఉండాలన్నారు. గడువు దాటిన దరఖాస్తులను పరిగణలోకి తీసుకునే అవకాశం లేదన్నారు. సమావేశంలో కార్యదర్శి దాడి రవికుమార్, ఉపాధ్యక్షులు ఆర్.నాగరాజు పట్నాయక్, కోశాధికారి పిఎన్.మూర్తి, కార్యవర్గ సభ్యులు ఇరోతి ఈశ్వరరావు, ఎంఎస్ఆర్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఎ3 ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఛైర్మన్ అండ్ డైరెక్టర్ ప్రేమ్ చంద్, కనకల ఈశ్వర్‌ల ఆధ్వర్యాన వారి కార్యాలయంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. రాష్ట్ర క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ డాక్టర్ జాన్ వెస్లీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జివిఎంసి 29వ వార్డు కార్పొరేటర్ ఉరుకుటి నారాయణరావు, స్టాండింగ్ కమిటీ మెంబర్, కార్పొరేటర్ శశికళ, మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ, చిన్నపరెడ్డి, నిఖిల్ తేజ, నర్సింగ్, అప్పలరాజు, ఎల్లపు శ్రీను, దండు, కిలాని వెంకటేష్, సారిపిల్లి వెంకు, శేఖర్, గురునాథ్, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

మత్స్యకారులను ఆదుకోవాలి

ప్రజాశక్తి - కలెక్టరేట్ : విశాఖపట్నం ఫిషింగ్ హార్బర్ సంక్షోభంలో ఉందని, ఈ తరుణంలో మత్స్యకారులను ఆదుకోవాలని ఎపి మెకనైజ్డ్ ఫిషింగ్ బోట్ ఆపరేటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వాసుపల్లి జానకిరామ్ కోరారు. ఫిషింగ్ హార్బర్‌లోని అసోసియేషన్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వేటకు వెళ్లి, మత్స్యకారులు తెచ్చే మత్స్య సంపదకు గిట్టుబాటు ధర లభించడం లేదన్నారు. లక్షల్లో నష్టం వస్తోందన్నారు. డీజిల్‌పై ఇస్తున్న సబ్సిడీని పెంచాలన్నారు. బోటు యజమానులకు బ్యాంకులు రుణాలు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. ప్రధానమంత్రి కిసాన్ క్రెడిట్ కార్డులను మత్స్యకారులకు నేటి వరకూ ఇవ్వలేదన్నారు. ఈ పరిస్థితులను గుర్తించి ఆక్వా రైతుల వలే మెరైన్ సెక్టార్ మత్స్యకారులను ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

రైళ్ల రాకపోకల్లో మార్పులు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : వాస్కోడిగామా సమీపంలో డబ్లింగ్ పనులకు సంబంధించిన క్యాజిల్ రాక్ స్టేషన్ యార్డు పునర్నిర్మాణం దృష్ట్యా కొన్ని రైళ్లను హుబ్బళ్లి జంక్షన్ వద్ద షార్ట్ టర్మినేట్ చేయనున్నారు. 18047 షాలిమార్ - వాస్కోడిగామా రైలు 2023 జనవరి 2, 3, 5, 7, 9, 10, 12, 14, 16, 17 తేదీల్లో షాలిమార్ నుంచి బయలుదేరి హుబ్బళ్లి జంక్షన్ వద్ద షార్ట్ టర్మినేట్ అవుతుంది. అదే క్రమంలో 18048 వాస్కోడిగామా - షాలిమార్ రైలు 2023 జనవరి 5, 6, 8, 10, 12, 13, 15, 17, 19, 20 తేదీల్లో వాస్కోడిగామాకు బదులుగా హుబ్బళ్లి జంక్షన్ నుంచి బయలుదేరుతుంది.

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT : VISAKHAPATNAM
O.S. 292/2018

Between :
Canara Bank, SME Branch, Santhipuram, Akkayyapalem, Visakhapatnam, Rep. by its Branch Manager ...Plaintiff-Bank
And :
Sangapu Majji Gowri, S/o. Kamoji ...Defendant

SUMMONS

To,
The Defendant :
Sangapu Majji Gowri, S/o. Kamoji, R/at D.No.49- 46-4/32, Near Jaggarao Bridge, Akkayyapalem, Visakhapatnam.

Please take notice that the above named plaintiff-Bank has instituted the above suit against you for recovery of suit amount and with subsequent interest and costs, other reliefs and the suit stands posted to **27-12-2022** for your appearance.You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **27-12-2022** at **10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
P. NAGINI,
Advocate
Visakhapatnam.
Cell :9848521975

IN THE HON'BLE COURT OF THE IV ADDL. SENIOR CIVIL JUDGE AT : VISAKHAPATNAM
O.S.1387/2015

Between:
Sri Lankalapalli Srinivasa Rao & Another ...Plaintiffs
And
Sri Korupolu Satish ...Defendant

SUMMONS

To,
The Defendant :
Sri Korupolu Satish, S/o. Appala Naidu, Hindu, aged about 40 years, R/at. MIG-I/531, D.No.15-71, APHB Colony Last Bus Stop, P.M.Palem, Visakhapatnam -530041.

Please take notice that the above named plaintiffs has instituted the above suit against you for recovery of suit amount and with subsequent interest and costs, other reliefs and the suit stands posted to **05-01-2023** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **05-01-2023** at **10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
S. SUDHEER REDDY,
Advocate
Visakhapatnam,
Cell : 9440436407.

ఆరోగ్య బీమాతో మేలు

ప్రజాశక్తి - కలెక్టరేట్ : రిలయన్స్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ (ఆర్‌జిఐసిఎల్) మొట్టమొదట ప్రీమియం ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశ పెట్టిందని రిలయన్స్ జనరల్ ఇన్సూరెన్స్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి రాకేష్ జైన్ తెలిపారు. శుక్రవారం నగరంలోని ఓ హోటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అపరిమిత ప్రయోజనాలు అందించే రిలయన్స్ హెల్త్ ఇన్ఫినిటీ పాలసీ ఇది అన్నారు. దీంతో రూ.5 కోట్ల వరకు ప్రయోజనాలు కలుగుతాయని తెలిపారు. పాలసీ తీసుకునే వారికి బహుమతులు కూడా లభిస్తాయన్నారు. గరిష్ట రక్షణ ఉంటుందన్నారు. ప్రత్యేకమైన వైద్య అవసరాలను తీరుస్తుందన్నారు. ఏడాది పాలసీ 13 నెలల వరకూ అమల్లో ఉంటుందన్నారు. వ్యక్తిగతంగానూ, కుటుంబం అందరికీ కలిపి 8 మంది వరకు పాలసీ పొందవచ్చన్నారు. 90 రోజులు పైబడి వయసున్న పిల్లలు, 18 నుంచి 65 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న పెద్దలు ఈ పాలసీలో కవర్ చేయబడతారన్నారు.

34 కిలోల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : గుట్టుగా తరలుతున్న గంజాయిని టాస్క్‌ఫోర్స్ ఎసిపి త్రినాథ్‌రావు ఆధ్వర్యంలో రెండో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని అల్లిపురం మారుతీ లాడ్జి వద్ద శుక్రవారం పట్టుకున్నారు. ఉత్తర ప్రదేశ్‌కు చెందిన రాహుల్ కుమార్‌ను, బీహార్‌కు చెందిన పప్పు కుమార్‌ను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 12 కిలోల గంజాయిని, రెండు మొబైల్ ఫోన్లను, రూ.2300 నగదును స్వాధీనం చేసుకున్నారు.

మరో కేసుకు సంబంధించి నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో డిఎల్‌బి జంక్షన్ వద్ద తనిఖీలు నిర్వహించి గంజాయిని పట్టుకున్నారు. తెలంగాణ రాష్ట్రం భూపాలపల్లి జిల్లాకు చెందిన మహమ్మద్ అబ్దుల్ సమద్, పంజాల వంశీకృష్ణ, గుంటూరు జిల్లా నర్సారావుపేటకు చెందిన షైక్ మహమ్మద్ ఇర్ఫాన్‌లను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 22 కిలోల గంజాయిని, రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.

IN THE HON'BLE COURT OF THE IV ADDL. DISTRICT JUDGE AT : VISAKHAPATNAM
I.A. 64/2022 IN O.S. 531/2013

Between :
Nandela AppaRao ...Petitioner/Plaintiff
And
Reddy Mary ...Respondent/ Defendants

To
Respondent No.10 :
Reddy Arulavelangini Kiran, S/o Late Reddy Sowri @ Apparao D.No : 34-11-63, Holy Crass Street, Gnanapuram, Visakhapatnam
Respondent No.12 :
Reddy Joshi, D/o Late Reddy Sowri , W/o Gedhala Prasanna Kumar, D.No : 34-12-22, Holy Crass Street, Gnanapuram, Visakhapatnam

I.A.NOTICE

Please take notice that you are the 10th and 12th Respondents in the above I.A.64/2022. That, Notices In I.A.64/2022 have not been served on you in ordinary way and that the honourble Court was pleased to Order notice to you by substituted service by way of paper publication. the said I.A. 64/ 2022 stands posted on 2.01.2023 for your appearance. you are therefore hereby called upon to appear either in person or through a duly instructed counsel, before the honourable Court on **2.01.2023** by **10:30 a.m.** failing which the I.A.64/ 2022 in O.S. 531/2013 will be decided in your absence as ex parte.

(By ORDER OF THE COURT)
V.V.RAVI PRASAD.
J.V.RAMA KRISHNA,
Advocates,
Visakhapatnam,
Cell: 9848569707

మోసం చేసాడంటూ ఫిర్యాదు

ప్రజాశక్తి - ఆరిలోవ : తన స్థలం వివాదం పరిష్కరిస్తానని నమ్మించి రూ.3.60 లక్షలు తీసుకొని ఓ వ్యక్తి మోసం చేశాడంటూ ఆరిలోవ పోలీసు స్టేషన్‌లో శుక్రవారం కేసు నమోదైంది. కేసుకు సంబంధించి పోలీసుల కథనం ప్రకారం... వార్డు పరిధి ఎస్ఎస్ఎన్ నగర్‌లో ఓ స్థలాన్ని తాపీమేస్త్రి సూరిబాబుకు అదే ప్రాంతానికి చెందిన కొంతమంది సంఘ సభ్యులు రూ.13 లక్షలకు అమ్మేశారు. ఈ స్థలంలో ఎటువంటి అడ్డంకులు లేకుండా ఇంటిని నిర్మించేందుకు, జివిఎంసి అధికారులు అడ్డుచెప్పకుండా చేసేందుకు అని సూరిబాబు నుంచి 13వ వార్డు టిడిపి కార్యదర్శి యల్లమిల్లి సురేష్ దఫదఫాలుగా సుమారు రూ.3.60 లక్షలు తీసుకున్నాడు. నెలలు గడుస్తున్నా సురేష్ ఆ పని చేయించలేక పోయాడు. పనిచేయనప్పుడు డబ్బులు ఇవ్వాలని సూరిబాబు అడిగితే ఎదురుతిరిగి, కొట్టిస్తానని బెదిరిస్తున్నాడని ఫిర్యాదులో బాధితుడు పేర్కొన్నాడు.ఆరిలోవ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కుంతీమాధవస్వామి అలయంలో ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి-పద్మనాభం : పద్మనాభం అనంత పద్మనాభం స్వామి అలయం ప్రాంగణంలో ఉన్న కుంతీమాధవస్వామి అలయంలో ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభమైనట్లు ప్రధానార్చకులు సీతారామాంజనేయులు తెలిపారు. ఈ ఉత్సవాలను జయ ప్రద చేయాలని భక్తులను కోరారు.

ఆటో ప్రచారంలో ఎస్ఐ చిరంజీవి

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

ప్రజాశక్తి -తగరపువలస : ట్రాఫిక్ నిబంధనలపై ఎస్ఐ సిహెచ్ చిరంజీవి శుక్రవారం పలు ప్రాంతాల్లో అవగాహన కల్పించారు. తగరపువలస, వలందపేట, ఆర్ తాళ్ళవలస, సంగివలస ప్రాంతాల్లో ఆటో ద్వారా మైకు ప్రచారం చేసి, అవగాహన కల్పించారు.

రేపు కాపు వన సమారాధన

ప్రజాశక్తి - ఆరిలోవ : కాపు యువసేన ఆధ్వర్యాన ఆదివారం ముడసర్లోవ పార్కులో కాపు కుటుంబ సమారాధన నిర్వహించ నున్నట్లు కాపు యువసేన సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ రంగాలలో ప్రఖ్యాతి గాంచిన కాపు కుల ప్రముఖులకు, కాపు జాతి కోసం సేవ చేసిన సీనియర్ కాపు నాయకులకు సన్మానాలు, గౌరవ పురస్కారాలు అందించనున్నట్లు పేర్కొన్నారు. రాజకీయాల కతీతంగా జరిగే వన సమారాధనకు కాపు కుటుంబ సభ్యులు హాజరుకావాలని కోరారు.

9వ వార్డులో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

ప్రజాశక్తి - ఆరిలోవ : ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ఆదేశాల మేరకు 9వ వార్డు టిడిపి ఇన్‌ఛార్జి బుడుమూరు గోవిందు ఆధ్వర్యాన శుక్రవారం హనుమంతువాక కొండవాలు ప్రాంతంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి స్థానిక సమస్యలనడిగి తెలుసుకున్నారు. నిత్యావసర ధరలు పెరుగుదల, ఇంటి పన్ను, చెత్త పన్నులు, పెరిగిన విద్యుత్ ఛార్జీలతో ఇబ్బందులు పడుతున్నామని టిడిపి నాయకుల వద్ద స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. సింహాచలం దేవస్థానం భూసమస్య అలాగే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బాదరు బాలరాజు, ఒమ్మి రాజు పాల్గొన్నారు.

చేనేత ఉత్పత్తులకు ఆదరణ : ముత్తంశెట్టి

ప్రజాశక్తి -పిఎం.పాలెం : దేశ విదేశాలలో చేనేత ఉత్పత్తులకు ఎంతో ఆదరణ ఉందని భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. మధురవాడ శిల్పారామంలో రాష్ట్ర ప్రభుత్వ అఖిల భారత హ్యాండ్లూమ్ వస్త్ర ప్రదర్శనను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఈ నెల 16 నుంచి 30వ తేదీ వరకు శిల్పారామంలో ఆలిండియా హ్యాండ్లూమ్ మేళా 2022 నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా దాదాపు 60 నుంచి 70 మంది చేనేత కార్మికులు తమ ఉత్పత్తులను నేరుగా వినియోగదారులకు విక్రయించుకునే అవకాశం కల్పిస్తున్నామని చెప్పారు. ఎన్నో రకాల డిజైన్లతో, ఆకట్టుకునే రీతిలో తయారు చేసిన ఉత్పత్తులు తక్కువ ధరలకే అందిస్తున్నారని, దీనిని సద్వినియోగం చేసుకుంటూ చేనేత కార్మికులను ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐ శ్యాంసుందర్‌రెడ్డి, టిఎస్ఎన్.రెడ్డి, ఎఐ విశ్వనాథ్‌రెడ్డి, నగరాల కార్పొరేషన్ చైర్మన్ పిల్లా సుజాత, సత్యనారాయణ, వార్డు అధ్యక్షుడు బొట్ట, గాదె రోషిరెడ్డి, అప్పలరాజు, పిల్ల రమణ, పోతిన మూర్తిబాబు, శియాద్రి కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

వస్త్ర ప్రదర్శన ప్రారంభంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి

కళాఉత్సవ్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతో అధ్యాపకులు

ప్రజాశక్తి -భీమునిపట్నం : జాతీయ స్థాయి పోటీలకు పలువురు విద్యార్థులు ఎంపికయ్యారు. స్థానిక ప్రభుత్వ డైట్‌లో ఇటీవల నిర్వహించిన కళా ఉత్సవ్ -22 జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొని, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన వారిలో 14 మంది 10 కళాంశాలలో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు డైట్ ప్రిన్సిపాల్ యు మాణిక్యంనాయుడు తెలిపారు. కాప్యవ్ జూనియర్ కళాశాలకు చెందిన ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థి ఎస్.భాను ప్రకాష్ 2డి డ్రాయింగ్ పోటీల్లో మొదటి స్థానంలో నిలిచాడు. భీమిలి మండలం మజ్జివలస జెడ్పీ హైస్కూల్‌కు చెందిన పి.గణేష్ జానపద గీతాల్లో ద్వితీయ స్థానం, ఆనందపురం జెడ్పీ హైస్కూల్‌కు చెందిన ఎల్ మైత్రి మెలోడి మ్యూజిక్‌లో ద్వితీయ స్థానం, అనకాపల్లి జివిఎంసి హైస్కూల్‌కు చెందిన కె.రేష్మిత అపూర్వ శాస్త్రీయ నృత్యంలో మూడో స్థానం, విశాఖ చైతన్య స్కూల్‌కు చెందిన వి.అనితారెడ్డి జానపద నృత్యంలో ద్వితీయ స్థానం, సబ్బవరం మండలం ఆరిపాక జెడ్పీ హైస్కూల్‌కు చెందిన ఎన్ జశ్వంత్ సోలో డ్రామాలో ద్వితీయ స్థానంలో నిలిచినట్లు పేర్కొన్నారు. జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించిన వీరిని డైట్ ప్రిన్సిపల్ యు.మాణిక్యంనాయుడు, వైస్ ప్రిన్సిపల్ ఎల్.సుధాకర్, అధ్యాపకులు గొట్టేటి రవి, సోమయాజులు, ఉపాధ్యాయులు బి.రామలక్ష్మి శుక్రవారం అభినందించారు.

అభివృద్ధికి ఆవిష్కర్తలే మూలం

ఆల్ట్ హ్యాక్ ప్రారంభ సభలో వక్తలు

ప్రజాశక్తి - పిఎం పాలెం : అభివృద్ధికి అవసరమైన ఆలోచనలను ప్రోత్సహించి, నూతన ఆవిష్కర్తలను దేశానికి అందించటమే లక్ష్యంగా అంతర్జాతీయ బ్లాక్ చైన్ (ఐబిసి) మీడియా సంస్థ వర్క్‌షాపు నిర్వహిస్తుందని, దీనిని యువత వినియోగించుకుని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని వక్తలు పిలుపునిచ్చారు. ఐబిసి మీడియా తమ ఆల్ట్ హ్యాక్ వైజాగ్ ఎడిషన్ ప్రారంభ సభతో పాటు, నూతన ఆవిష్కర్తల శిక్షణ శిబిరాన్ని శుక్రవారం మధురవాడ గాయత్రి ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా గాయత్రి విద్యాపరిషత్ అధ్యక్షులు ఆచార్య పి.శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులు, వెబ్ 1.0 నుంచి ప్రస్తుత వెబ్ 3.0 వరకు జరిగిన, జరగనున్న అభివృద్ధిని యువతకు అందించి దేశ ప్రగతికి దోహదం పడే నూతన ఆవిష్కర్తలుగా తీర్చిదిద్దే యజ్ఞానికి తమ కళాశాల వేదిక కావటం ఆనందంగా ఉందన్నారు.

నాస్కామ్ సెంటర్ ఎక్స్లన్స్, ఐఒటి, ఎఐ సంచాలకులు కల్యాణ్ మంగళంపల్లి మాట్లాడుతూ, బోధన సంస్థలతో పరిశ్రమల సంవిధానం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో గాయత్రి కళాశాల ఇంకుబేషన్ సంచాలకులు బోయినపల్లి రవి, రాష్ట్ర ఆవిష్కరణల సొసైటీ సంయుక్త సంచాలకులు లావణ్య చిమట, ఐబిసి మీడియా ఫౌండర్ సిఇఒ అభిషేక్ పిట్టి తదితరులు పాల్గొన్నారు.

రుషికొండ బీచ్ రోడ్డులో ఇసామీ ఫోరమ్ ప్రారంభం

ప్రజాశక్తి - మధురవాడ : రుషికొండ బీచ్ రోడ్డు రాడిసన్ బ్లూ హోటల్‌లో లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ 50వ ఇసామీ ఫోరమ్ శుక్రవారం ప్రారంభమైంది. ఇండియా సౌత్ ఆసియా మిడిల్ ఈస్ట్ దేశాలకు సంబంధించిన 14 దేశాల నుంచి 1850 మంది ప్రతినిధులతోపాటు అమెరికా, జపాన్, యునైటెడ్ కింగ్‌డమ్ దేశాల ప్రతినిధులు హాజరయ్యారు. సౌత్ ఆసియన్ లీడర్‌షిప్, ఇసామీ ఏరియా లీడర్‌షిప్ సమావేశాలు నిర్వహించారు. ప్రపంచ వ్యాప్తంగా అనాథులకు, ప్రకృతి వైపరీత్యాలకు ఏ విధంగా స్పందించాలి అన్న అంశాలపై తర్ఫీదు, ప్రణాళికలు రచించారు. ప్లానింగ్ కమిటీ చైర్మన్ వంశీధర్‌బాబు తెలిపారు. అంతర్జాతీయ లయన్స్ అధ్యక్షులు బ్రెయిన్ షీహన్ మాట్లాడుతూ, డయాబెటిక్ బాధితులలో భారతదేశం ప్రపంచంలోనే అగ్రస్థానంలో ఉందని, దీనిపై అవగాహనకు శనివారం ఉదయం ఆర్‌కె.బీచ్‌లో ర్యాలీ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయకుమార్‌రాజు పాల్గొన్నారు.

సమస్యలపై వినతి

ప్రజాశక్తి -పిఎం పాలెం : జివిఎంసి 5వ వార్డులోని సమస్యలపై శుక్రవారంకమిషనర్ రాజబాబుకు వార్డు కార్పొరేటర్ మొల్లి హేమలత వినతిపత్రాన్ని అందజేశారు. 5వ వార్డులో మౌలిక సదుపాయాల కల్పనకు తోడ్పడాలని కోరారు. వార్డులో అయ్యప్పనగర్ సర్వే నంబర్ 27లో ప్రభుత్వం చేపట్టిన తాగునీటి ప్రాజెక్టు పనులు ఏళ్లగడుస్తున్నా పూర్తికాలేదని, దీనివల్ల కొండవాలు ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని తెలిపారు. దీనిపై కమిషనర్ స్పందిస్తూ వార్డులో పర్యటించి సమస్యలకు పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు టిడిపి సీనియర్ నాయకులు మొల్లి లక్ష్మణరావు పాల్గొన్నారు.

కమిషనర్‌కు వినతిపత్రం అందిస్తున్న హేమలత తదితరులు

నేరాలు ఘోరాలు

కాంక్రీట్ మిక్సర్ లారీ పడి వ్యక్తి దుర్మరణం

-రూ.18 లక్షల నష్టపరిహారం ఇచ్చేందుకు అంగీకారం

ప్రజాశక్తి -ములగాడ : కాంక్రీట్ మిక్సర్ లారీకి సిగ్నల్ ఇస్తుండగా లారీతో పాటు ఓ వ్యక్తి గోతిలో పడి దుర్మరణం పాలైన ఘటన ఎంఐఎస్ సంస్థలో శుక్రవారం చోటుచేసుకుంది. దీనికి సంబంధించి మల్కాపురం పోలీసుల కథనం ప్రకారం... మల్కాపురం పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న ఎంఐఎస్ ఆఫీసు వద్ద భవన నిర్మాణ పనుల్లో భాగంగా గోపాల్ టెక్నోఖాన్ కన్స్ట్రక్షన్ లిమిటెడ్ యొక్క కాంక్రీట్ లారీ వచ్చింది. అదే కంపెనీలో బుల్డోజర్ డ్రైవర్‌గా ఆరిలోవ ప్రాంతానికి దినేష్ (23) పనిచేస్తున్నాడు. శుక్రవారం మధ్యాహ్నం కాంక్రీట్ లారీకి దినేష్ సిగ్నల్ ఇస్తుండగా అకస్మాత్తుగా రోడ్డు యొక్క మట్టి కుంగిపోయింది. దీంతో దినేష్ కాలు జారి గొయ్యిలో పడిపోయాడు. అతనిపై కాంక్రీట్ లారీ, మట్టి పడిపోవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మల్కాపురం సిఐ లూథరబాబు సిబ్బందితో ఘటనా స్థలానికి వెళ్లి వివరాలను సేకరించారు. మృతుని కుటుంబానికి సమాచారం అందజేశారు. మృతుని కుటుంబ సభ్యులు వచ్చి బోరున విలపించారు.

18 లక్షలు నష్టపరిహారం చెల్లింపునకు అంగీకారం

మృతి చెందిన దినేష్ కుటుంబానికి రూ.18 లక్షల నష్టపరిహారం, రూ.6 లక్షలు పిఎఫ్ సొమ్మును అందించేందుకు కాంట్రాక్టర్ అంగీకరించారు. ఈ చర్చల్లో 62వ వార్డు కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు, ఆరిలోవకు చెందిన పెద్దలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి -గాజువాక : పెదగంట్యాడ విశాఖ విమల విద్యాలయం సమీపంలో ఎదురెదురుగా వచ్చిన రెండు ద్విచక్ర వాహనాలు శుక్రవారం ఢీకొని ఒక వ్యక్తి గాయాలపాలయ్యాడు. న్యూపోర్టు పోలీసుల కథనం ప్రకారం... గంగవరం ప్రాంతానికి చెందిన సత్యనారాయణ (30), చిన్న కోరాడకు చెందిన వెంకట్ తేజ (19) ద్విచక్రవాహనాలపై ఎదురెదురుగా వస్తూ ఢీకొన్నారు. ఇద్దరూ రోడ్డు మీద పడిపోయారు. సత్యనారాయణకు గాయాలయ్యాయి. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బంగారం చోరీ కేసులో నిందితుల అరెస్ట్

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ నెల 12వ తేదీన జరిగిన దొంగతనం కేసును పోలీసులు ఛేదించారు. నగర పోలీస్ కమిషనర్ సమావేశ మందిరంలో శుక్రవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో క్రైమ్ డిసిపి జి.నాగన్న మాట్లాడుతూ 12వ తేదీ ఉదయం 6:20 గంటల సమయంలో డ్యూటీకి వెళ్లే నిమిత్తం ప్రహ్లాదపురం సింహాద్రి హస్పిటల్ బస్‌స్టాప్ వద్ద బాధితురాలు ఉండగా గుర్తు తెలియని వ్యక్తులు స్కూటీపై వచ్చి ఆమె మెడలోని 18 గ్రాముల బంగారం గొలుసును అపహరించుకుపోయారన్నారు. దీనిపై బాధితురాలు కార్మెల్ మైఖేల్ పెందుర్తి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎస్ఐ ఎమ్‌డి సల్మాన్ ఆధ్వర్యంలో దర్యాప్తు నిర్వహించారన్నారు. దీనిలో భాగంగా 14వ తేదీ ఉదయం భరత్‌నగర్, సింహపురి కాలనీ ఆర్చి వద్ద కుండాల రాజు, జాడిపల్లి జనార్ధన్, ఎల్లంపల్లి భానులను అరెస్టు చేసి విచారించగా వారు నేరాన్ని అంగీకరించినట్లు తెలిపారు. గతంలో వీరు మూడు దొంగతనాలు చేసినట్లు వెల్లడైందన్నారు. నిందితుల నుంచి 30 గ్రాముల బంగారు పూసల తాడు, 20 గ్రాముల బంగారు గొలుసు, 10 గ్రాముల బంగారు గొలుసు, ఒక హోండా డియో స్కూటీని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

గిడుతూరు హైస్కూల్‌లో కంప్యూటర్ చోరీ

ప్రజాశక్తి -మాకవరపాలెం : గిడుతూరు హైస్కూల్లో కంప్యూటర్ మాయమైందని హెచ్ఎం ఎమ్ రత్నం పోలీసులకు ఫిర్యాదు చేశారు. శుక్రవారం పాఠశాలకు వచ్చేసరికి హైస్కూల్ రికార్డురూముతోపాటు కంప్యూటర్ రూమ్ తాళాలు బద్దలగొట్టి తలుపులు తెరిచి ఉన్నాయని పోలీసులకు తెలిపారు. కంప్యూటర్ కనిపించలేదని, బీరువాలో రికార్డులన్నీ చెల్లాచెదురుగా పడిఉన్నాయన్నారు. హెచ్ఎం ఫిర్యాదుమేరకు ఎస్ఐ రామకృష్ణారావుతో పాటు క్లూస్ టీం పాఠశాలకు వచ్చి పరిశీలించింది. కేసు నమోదు చేశారు.

గంజాయి తరలిస్తున్న ఐదుగురు అరెస్టు

ప్రజాశక్తి - ఆరిలోవ : కారులో గంజాయిని తరలిస్తూ పట్టుబడ్డ ఐదుగురిని ఆరిలోవ పోలీసులు శుక్రవారం అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. ఆరిలోవ సిఐ ఇమ్మాన్యుయేల్ రాజు కథనం ప్రకారం... సాగర్‌నగర్ బీచ్ రోడ్డులో కారులో గంజాయి తరలిస్తున్నారన్న సమాచారం మేరకు ఆరిలోవ పోలీసులు సాగర్‌నగర్ ఆర్చ్ వద్ద తనిఖీలు చేపట్టారు. విజయనగరం జిల్లాకు చెందిన బొమ్మి రాజశేఖర్, పూడి కరుణాకరరావు, విశాఖ జిల్లాకు చెందిన అంబటి మోహన్‌రావు, పల్లా రాము, ఎం.దివాకర్‌లను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 2.320 కిలోల గంజాయిని, కారును స్వాధీనం చేసుకున్నారు. ఐదుగురిని అరెస్టు చేసి రిమాండుకు తరలించారు.

నూతన వేతనాలకు 20న ధర్నా

ప్రజాశక్తి-ఉక్కునగరం : ఉక్కు ఉద్యోగులకు నూతన వేతనాలను వెంటనే అమలు చేయాలని కోరుతూ ఈ నెల 20వ తేదీన స్టీల్‌ప్లాంట్ ప్రధాన పరిపాలన విభాగం వద్ద చేపట్టే ధర్నాను జయప్రదం చేయాలని స్టీల్ సిఐటియు ప్రధానకార్యదర్శి యు.రామస్వామి పిలుపునిచ్చారు. స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) ముఖ్య కార్యకర్తల సమావేశం శుక్రవారం యూనియన్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెయిల్ కార్మికులతో సమానంగా ఉక్కు కార్మికులకు వేతన ఒప్పందం అమలు చేయడంలో విశాఖ స్టీల్ యాజమాన్యం తాత్సారం చేస్తోందని విమర్శించారు. పెరుగుతున్న ధరలకనుగుణంగా కార్మికుల జీతాలు పెంచాల్సిన బాధ్యత యాజమాన్యంపై ఉందన్నారు. 2017 నుంచి నూతన వేతనాలను అమలు చేయకుండా కార్మికులను ఇబ్బందులకు గురి చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. తాత్సారం చేస్తే కార్మికులను ఐక్యం చేసి ఉధృత పోరాటాలతో యాజమాన్యానికి తగు బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో యూనియన్ అధ్యక్షులు వైటి.దాస్, గౌరవాధ్యక్షులు జె.అయోధ్యరామ్, శ్రీనివాసరాజు, నీలకంఠం, కెవి.సత్యనారాయణ కె.సత్యనారాయణ, వివిధ విభాగాల కార్యదర్శులు పాల్గొన్నారు.

ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న రామస్వామి

సిఐటియు జిల్లా మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-సీతమ్మధార : అల్లూరి విజ్ఞాన కేంద్రంలో ఈ నెల 22, 23 తేదీల్లో జరుగుతున్న సిఐటియు జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ అంబేద్కర్ భవన నిర్మాణ పనివార్ల సంఘం అధ్యక్ష కార్యదర్శులు ప్రభాకర్, రాజు ఆధ్వర్యాన తాటిచెట్లపాలెంలోని సంఘం ఆఫీసు వద్ద పోస్టర్‌ను ఆవిష్కరించారు. 22న సభకు కార్మికులంతా తరలిరావాలని పిలుపునిచ్చారు. సభలో కార్మికోద్యమ కర్తవ్యాలు రూపొందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జోన్ సహాయ కార్యదర్శి రాజు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

62వ వార్డులో డ్రైడే ఫ్రైడే

ప్రజాశక్తి -ములగాడ : జివిఎంసి 62వ వార్డు పరిధి దుర్గానగర్ - 4, గాంధీజీవీధి, జాలారివీధి, త్రినాధపురం, ఎఎస్సార్ కాలనీల సచివాలయాల పరిధిలో శుక్రవారం డ్రైడే-ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మల్కాపురం ఏరియా ఎంపిహెచ్ ఎస్.సూర్యనారాయణ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ డ్రైడే-ఫ్రైడేపై అవగాహన కల్పించుకొని శుక్రవారం ఇంట్లో అత్యవసరానికి కావలిసినంత నీటిని ఉంచుకొని మిగతా పాత్రలను ఖాళీ చేయాలని సూచించారు. డెంగీ కారక దోమలు మంచి నీటిలోనే వృద్ధి చెందుతాయని, వాటి నివారణకు డ్రైడే పాటించాలని సూచించారు. జోన్ - 5 మలేరియా ఇన్‌స్పెక్టర్ నల్ల శ్రీనివాసరావు యాదవ్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఎ రోమాల వేణుబాబు, మలేరియా సిబ్బంది దుల్లా శ్రీనివాసరావు, పి రాంబాబు, పొడుగు మేఘన (రత్నం), హెల్త్ సెక్రటరీ కె.రమ్య, ఆశా కార్యకర్త విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

'గడప గడపకు సంక్షేమమే లక్ష్యం'

ప్రజాశక్తి -కంచరపాలెం : గడపగడపకు సంక్షేమ ఫలాలు అందాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని రూపొందించారని ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కెకె.రాజు తెలిపారు. జివిఎంసి 51వ వార్డులో కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ ఆధ్వర్యాన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గాంధీనగర్, వెంకటేశ్వర స్వామి గుడి దగ్గర చిట్టి బాబు కాలనీ, గాంధీనగర్ ప్రాంతాల్లో పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పింఛన్లపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కెకె.రాజు మాట్లాడుతూ, రాజకీయాలకతీతంగా అర్హులైన లబ్ధిదారులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డు కార్పొరేటర్ కె.అనీల్‌కుమార్‌రాజు, కిరణ్ రాజు, పెడాడ రమణి కుమారి, పైడి శ్రీను, రాయుడు శ్రీను, రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉక్కునగరంలో ఒబిసి భవనం ప్రారంభం

ప్రజాశక్తి-ఉక్కునగరం : ఉక్కునగరం సెక్టర్- 2 ఓల్డ్ హెల్త్ సెంటర్ కాంప్లెక్స్‌లో ఉక్కు ఒబిసి ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన భవనాన్ని స్టీల్‌ప్లాంట్ సిఎమ్‌డి అతుల్ భట్ ప్రారంభించారు. తొలుత శిలాఫలకాన్ని ఆవిష్కరించి, మహాత్మా జ్యోతిరావుపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిఎమ్‌డి మాట్లాడుతూ, ఒబిసి ఉద్యోగుల రిజర్వేషన్లు ఉక్కు కర్మాగారంలో అమలు చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉక్కు డైరెక్టర్లు వేణుగోపాలరావు, ఎకె.సక్సేనా, సిజిఎం కె.శ్రీనివాసశర్మ, చంద్రశేఖర్, మధుసూదనరావు, కార్మిక సంఘాల నాయకులు, ఒబిసి ప్రతినిధులు, ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ సభ్యులు, ఉద్యోగ సంఘాల నాయకులు, కోమటి రవిశంకర్, నక్క వెంకటరమణ, నెల్లి అప్పలరాజు, కొణతాల శ్రీనివాస్, పిల్లి చంద్రరావు, నమ్మి తాతారావు పాల్గొన్నారు.

జన జాగృతి యాత్రకు విశేష స్పందన

ప్రజాశక్తి-కంచరపాలెం : బిసీ, ఎస్టీ, ఎస్సీ, మైనారిటీల సంక్షేమానికి సబ్‌ప్లాన్ అమలుచేయలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర కన్వీనర్ డాక్టర్ సనపల లక్ష్మీనర్సింహ చేపట్టిన జనజాగృతి యాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. 48, 49వ వార్డు పరిధిలో శుక్రవారం నిర్వహించిన జన జాగృతి యాత్రకు యువకులు, స్థానిక మహిళలు తరలి వచ్చారు. ఈ సందర్భంగా లక్ష్మీనర్సింహ మాట్లాడుతూ, ఉత్తరాంధ్రలో 80 శాతం జనాభా ఉన్న బీసీ, ఎస్టీ,ఎస్సీ, మైనారిటీల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శివ శంకర్, త్రినాథ్, కాశీ, బిశెట్టి వరలక్ష్మి, పద్మ, లోకేష్, అప్పారావు, పద్మజ, సుమతి తదితరులు పాల్గొన్నారు.

విమ్స్‌ను సందర్శించిన ఆరోగ్యశ్రీ కో-ఆర్డినేటర్

ప్రజాశక్తి - ఆరిలోవ : విమ్స్ ఆసుపత్రిని ఆరోగ్యశ్రీ జిల్లా కో-ఆర్డినేటర్ డాక్టర్ కె.రాజేష్ శుక్రవారం సందర్శించారు. విమ్స్ న్యూరో సర్జన్ సంతోష్ ఆరోగ్యశ్రీ ద్వారా శస్త్ర చికిత్సలు చేసి రోగుల బంధువుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారన్న ఫిర్యాదులు మేరకు డిఎంఇ డాక్టర్ వినోద్ కుమార్ ఆదేశాల మేరకు విమ్స్‌ను సందర్శించినట్టు డాక్టర్ రాజేష్ తెలిపారు. ప్రస్తుతం ఆరోగ్యశ్రీ ద్వారా సర్జరీలు చేయించుకున్న రోగుల బంధువులు, సిబ్బందితో డాక్టర్ రాజేష్ మాట్లాడారు. డాక్టర్ సంతోష్‌పై గతంలో కూడా పలు ఆరోపణలు ఉన్నాయని సమాచారం. ప్రయివేటు ఆసుపత్రుల నుంచి రోగులను విమ్స్‌కు తీసుకొచ్చి ఇక్కడ ఆరోగ్యశ్రీ ద్వారా సర్జరీలు చేసి వారి నుంచి డబ్బులు వసూలు చేసినట్టు ఫిర్యాదులు అందాయి.

కోరమాండల్‌లో సైన్స్ ఎగ్జిబిషన్

సైన్స్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తున్న డిఇఒ చంద్రకళ, తహశీల్దార్ వీరభద్రరావు

ప్రజాశక్తి ములగాడ : కోరమాండల్ ఇంటర్నేషనల్ కంపెనీ ఆధ్వర్యాన సంస్థ గ్రౌండ్ ఆవరణలో సైన్స్ ఎగ్జిబిషన్‌ను శుక్రవారం డిఇఒ చంద్రకళ, తహశీల్దార్ వీరభద్రరావు ప్రారంభించారు. కెమిస్ట్రీ, ఇట్స్ ఫండమెంటల్ ఇనిషియేటివ్‌కి సంబంధించి 27 వివిధ పాఠశాలల నుంచి 2300 మంది విద్యార్థులు 701 సైన్స్ నమూనాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా డిఇఒ, తహశీల్దార్ మాట్లాడుతూ, ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తాయని చెప్పారు. సంస్థ వైస్ ప్రెసిడెంట్ జ్ఞాన సుందరం మాట్లాడుతూ, కెమిస్ట్రీ ఉపయోగం, పిల్లలకు ఉపయోగపడే దాని మూలాధారాలను వివరించారు. అనంతరం డిఇఒ చంద్రకళ, తహశీల్దార్ వీరభద్రరావును సంస్థ అధికారులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎవిపి హెచ్ఆర్ రంగకుమార్, జిఎస్‌వి రాజా, డిజిఎం హెచ్ఆర్ శ్రీనివాసరావు, ఎవిపి రంగనాయకులు, శ్రీకాంత్, సిఎస్ఒ నారాయణ పాత్రుడు, యువిఎస్‌ఎన్ శర్మ పాల్గొన్నారు.

ముఖ్యమంత్రికి సమస్యలు వివరిస్తున్న కెకె.రాజు

కొండవాలు ప్రాంతాల్లో అదనపు నిధులకు వినతి

ప్రజాశక్తి-సీతమ్మధార : కొండవాలు ప్రాంతాలకు అదనంగా నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దృష్టికి ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కెకె.రాజు తీసుకెళ్లారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంపై సిఎం క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో కెకె.రాజు పాల్గొన్నారు. అనంతరం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని కలిసి నియోజకవర్గంలో కొండవాలు ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని, గెడ్డల నిర్మాణానికి నిధులు మంజూరుచేయాలని కోరారు.

ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలి

ప్రజాశక్తి- గాజువాక : ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని సర్దార్‌నెస్ట్ అధినేత వై.వెంకన్నచౌదరి అన్నారు. ఐలా ఆధ్వర్యాన గాజువాక ఆటోనగర్‌లో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అత్యవసమయంలో రక్తం దొరక్క పలువురు మృతిచెందుతున్నారని, రక్తదానం చేయడం వల్ల తోటివారి ప్రాణాల కాపాడవచ్చు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐలా ప్రతినిధులు, రోటరీ బృందం డాక్టర్లు పాల్గొన్నారు. 44 మంది రక్తదానం చేశారు.

రక్తదానం చేస్తున్న వెంకన్న చౌదరి

18న గీతాలాపన

ప్రజాశక్తి-సీతమ్మధార : విశాఖ పౌరగ్రంథాలయంలో ఈ నెల 18వ తేదీన ఉదయం 8 నుంచి రాత్రి 12 గంటల వరకు 150కి పైగా గీతాలు వినిపించి లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్, ఇంటర్నేషనల్ వండర్ రికార్డ్స్, మిరాకిల్ వరల్డ్ రికార్డ్స్, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ నెలకొల్పనున్నట్లు స్వర రంజని ప్రధాన కార్యదర్శి కోరుకొండ రంగారావు తెలిపారు. గ్రంథాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, లిమ్కా వరల్డ్ రికార్డ్స్ నియమ నిబంధనలు మేరకు నిర్వహించే ఈ కార్యక్రమంలో 150 గీతాలను 41 మందిచే వినిపించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లతా రాములు, నాగేశ్వరరావు, లక్ష్మీప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్లకు మెరుగైన వైద్యం

సమావేశంలో మాట్లాడుతున్న కార్యదర్శి శివప్రకాశరావు

ప్రజాశక్తి -మాధవధార : పెన్షనర్లకు మెరుగైన వైద్యం అందించడంతోపాటు మందులను గోల్డెన్ జూబ్లీ ఆసుపత్రి వారే అందుబాటులో ఉంచాలని హార్బర్ అండ్ పోర్టు పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చౌదరి అప్పారావు కోరారు. జివిఎంసి 51వ వార్డు పరిధి కళింగనగర్‌లో అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చౌదరి అప్పారావు మాట్లాడుతూ, బీపీ, సుగర్ వ్యాధిగ్రస్తులకు ప్రతినెలా టెస్టులు చేయాలని, పెన్షనర్స్ అదాలత్ ఏర్పాటుచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి శివప్రకాశరావు, అడ్వైజరు నారాయణరావు, కోశాధికారి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

రహదారి నిబంధనలు పాటించకుంటే చర్యలు

ప్రజాశక్తి -కంచరపాలెం : వాహనదారులు ట్రాఫిక్ నిబంధనను పాటించాల్సిందేనని కంచరపాలెం ట్రాఫిక్ సిఐ మల్ల అప్పారావు స్పష్టం చేశారు. ఎన్ఎడి ఫ్లైఓవర్ వద్ద శుక్రవారం ఆయన స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న వాహనాలను గుర్తించి అపరాధ రుసుం విధించారు. ఎన్ఎడి బ్రిడ్జిపై ఉన్న సూచిక బోర్డులను పాటించకుండా పలువురు ప్రయాణిస్తున్నారని, అటువంటి వారిపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ఎన్ఎడి వంతెన కింద నిలిపి ఉన్న ఆటోలపై కేసులు నమోదు చేసి అపరాధ రుసుం విధించినట్లు వెల్లడించారు.

రెండు రోజులు హిందీ నాటకాలు

ప్రజాశక్తి-విశాఖపట్నం : ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ వేడుకల్లో భాగంగా, నగర అధికారిక భాషా అమలు కమిటీ, స్టీల్‌ప్లాంట్ సంయుక్తంగా రెండు రోజులు హిందీ నాటకాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ నెల 17వ తేదీన సాయంత్రం 6.30 గంటలకు స్టీల్‌ప్లాంట్ ఉక్కు క్లబ్‌లో, 18వ తేదీన సాయంత్రం 6:30 గంటలకు వుడా చిల్డ్రన్స్ థియేటర్‌లో హిందీ ప్లే-లెట్‌లు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ రెండు నాటకాలను న్యూఢిల్లీకి చెందిన కళాకారుల బృందం సుఖ్‌మంచ్ థియేటర్ ప్రదర్శిస్తుంది. మొత్తం 42 మంది కళాకారులు 'పూఛ్చో పర్సాయి సే' 'గగన్ దమామా బజ్యో' నాటకాలను ప్రదర్శిస్తారని తెలిపారు.

సిఐటియు జిల్లా మహాసభపై ప్రచారం

నినాదాలు చేస్తున్న సిఐటియు నాయకుడు దేముడునాయుడు, కార్మికులు

ప్రజాశక్తి- రాంబిల్లి

పరవాడలో ఈనెల 18, 19 తేదీల్లో జరగనున్న సిఐటియు జిల్లా మహాసభపై శుక్రవారం మండలంలోని వై లోవ, పెదకలువలపల్లి, వెల్చూరు, సంతపాలెం, లాలంకోడూరు, లోపాలెం, వెంకయ్య పాలెం, రాంబిల్లి, కేజీ పాలెం తదితర గ్రామాల్లో సిఐటియు నాయకులు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు జి.దేముడునాయుడు మాట్లాడుతూ మహాసభ సందర్భంగా ఈనెల 18న ఆదివారం 18న ఉదయం 10 గంటలకు పరవాడలో జరుగు భారీ ప్రదర్శన బహిరంగ సభలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్మికుల సమస్యలపై సిఐటియు రాజీలేని పోరాటం చేస్తుందన్నారు ఈ మహాసభల్లో కార్మిక సమస్యలపై చర్చించి రాబోయే కాలంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు.

చోడవరం : సీఐటీయూ జిల్లా మహాసభల్లో కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు జి.వరలక్ష్మి పిలుపునిచ్చారు. ఈ మహాసభలకు అంగన్వాడి, మధ్యాహ్న భోజన కార్మికులు, ఆశ, ఐకేపీ, ఆటో, ముఠా, బిల్డింగ్, గ్రామ పంచాయతీ, విఆర్ఓలు ఇతర రంగాల కార్మికులు పాల్గొంటారని తెలిపారు. స్టీల్ ప్లాంట్, ఎల్ఐసి, విద్యుత్, రైల్వే వంటి సంస్థలను ప్రైవేట్ పరం చేయకూడదని, బ్రాండెక్స్, ఎస్ఈజెడ్, ఫార్మా కంపెనీలలో పనిచేస్తున్న కార్మికులకు వేతనాలు పెంచాలని, ప్రమాదాలు జరగకుండా భద్రతా ప్రమాణాలు పాటించాలని, స్కీమ్ వర్కర్లకు కనీస వేతనం అమలు చేయాలని,ఉద్యోగభద్రత కల్పించాలని వంటి సమస్యలపై మహాసభలో చర్చించనున్నట్లు తెలిపారు.

వైజ్ఞానిక ప్రాజెక్టులను పరిశీలిస్తున్న ఎంపిపి జగన్మోహన్

వైజ్ఞానిక ప్రదర్శనలతో మేధస్సుకు పదును

ప్రజాశక్తి-కె.కోటపాడు : విద్యార్థుల మేధస్సుకు పదును పెట్టే వైజ్ఞానిక ప్రదర్శనలు ఏర్పాటు చేయడం ఎంతో అవసరమని ఎంపీపీ రెడ్డి జగన్మోహన్ అన్నారు. కె.కోటపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలు శుక్రవారం నిర్వహించారు. మండలంలోని కె.కోటపాడు, చౌడువాడ, ఎ.కోడూరు తదితర 14 హైస్కూళ్లు, యూపీ పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పలు వైజ్ఞానిక ప్రాజెక్టులను ప్రదర్శించారు. వీటిని సందర్శించిన ఎంపిపి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుతోపాటు సృజనాత్మకంగా ఆలోచన చేయాలని సూచించారు. విద్యార్థి దశ నుండే శాస్త్రవేత్తలుగా ఎదిగేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మధుమూర్తి, హెచ్ఎం బోళ్లెం వెంకటరమణమూర్తి, దొగ్గ శ్రీనివాస్, ఎర్రి నాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అమూల్ పాల సేకరణ ధర పెంపు

ప్రజాశక్తి-అనకాపల్లి : పాడి రైతులకు అమూల్ తీపి కవరు అందించింది. గేదె పాలుపై లీటరుకు ఏడు రూపాయల 30 పైసలు, ఆవు పాలపై రూపాయి 73 పైసలు సేకరణ ధర పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని జిల్లా పశు సంవర్ధకశాఖ అధికారి డాక్టర్ బి.ప్రసాదరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అమూల్ డెయిరీలు ప్రారంభించిన ఆరు నెలల్లోనే నాలుగు సార్లు సేకరణ ధర పెంచినట్టు పేర్కొన్నారు. 6 నెలల్లో 90 రోజులకు తక్కువ కాకుండా పాలు పోసిన మహిళ పాడి రైతులకు కో-ఆపరేటివ్ చట్టం కింద మహిళా డెయిరీ సంఘాలు ఏర్పాటుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. రాయితీపై పశువుల దాణా, డిసిసిబి ద్వారా 58 పైసలకే పాడిపశువుల కొనుగోలుకు రుణాలు అందజేయడం జరుగుతుందని వెల్లడించారు.

25న కాపునాడు వెల్ఫేర్ పిక్నిక్

ప్రజాశక్తి-అనకాపల్లి : స్థానిక సత్యనారాయణపురం వేమగిరి సత్యనారాయణ దేవాలయ ప్రాంగణంలో ఈ నెల 25న కాపునాడు వెల్ఫేర్ పిక్నిక్ జరుగుతుందని అనకాపల్లి తూర్పుకాపు వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పలక రాము, ఎడ్ల త్రినాధరావు తెలిపారు. స్థానిక వేల్పుల వీధి సీతారామ కళ్యాణ మండపంలో శుక్రవారం కాపునాడు పిక్నిక్ పోస్టరును ఆవిష్కరించారు. ఈ వన సమారాధనకు మంత్రులు బొత్స సత్యనారాయణ, గుడివాడ అమర్నాథ్. వైసిపి జిల్లా అధ్యక్షులు కరణం ధర్మశ్రీ, మాజీ మంత్రులు గంటా శ్రీనివాసరావు, ముత్తంశెట్టి శ్రీనివాసరావుతో పాటు టిడిపి, వైసిపి, జనసేన నాయకులు, సామాజిక తరగతి పెద్దలు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు గొర్లి సూరిబాబు, కలగా లక్ష్మి, అనకాపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పలక యశోద రవి, కోరుకొండ శివ, పలక సత్యనారాయణ, బొలిశెట్టి శ్రీనివాసరావు, కర్రి బాబీ తదితరులు పాల్గొన్నారు.

కూలి రేట్లు పెంచాలని బేవరేజెస్ కార్మికుల ధర్నా

ధర్నా చేస్తున్న బేవరేజెస్ కార్మికులు

ప్రజాశక్తి-అనకాపల్లి

కూలి రేట్లు పెంచాలని కోరుతూ మండలంలోని శంకరం గ్రామం వద్ద ఉన్న జిల్లా ఎక్సైజ్ బేవరేజెస్ డిపోలో పనిచేస్తున్న శుక్రవారం డిపో ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఎగుమతులను నిలుపుదల చేశారు. ఈ సందర్భంగా డిపో హమాలీల యూనియన్ (సిఐటియు) అధ్యక్ష కార్యదర్శులు జీరు కనక రమణ, కరణం కొండలరావు మాట్లాడుతూ పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా మద్యం పెట్టే ఒక్కంటికి ప్రస్తుతం ఇస్తున్న రేటుకు రూ.3 కలిపి రూ.10 చెల్లించాలని డిమాండ్ చేశారు. అంతవరకు ఎగుమతులను నిలుపుదల చేస్తూ సమ్మె చేపడతామని హెచ్చరించారు. హమాలీలకు ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్ అమలు చేయాలని కోరారు. ఒప్పందం ముగిసినా పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలి రేట్లు పెరగకపోవడంతో కార్మికులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెంచిన ధరలు ఈ ఏడాది నవంబర్ 1 నుంచి అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మికులు టి.రాజు, బి శ్రీను, బి సూర్య నాయుడు, సిహెచ్ రాజేష్, ఎస్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీలపై అత్యాచారాలు జరగకుండా చర్యలు

కలెక్టర్ రవి పఠాన్‌శెట్టి

మాట్లాడుతున్న కలెక్టర్ రవి పఠాన్‌శెట్టి, చిత్రంలో జెసి, అడిషనల్ ఎస్‌పి

ప్రజాశక్తి-అనకాపల్లి

జిల్లాలోని ఎస్సీ ఎస్టీలపై అత్యాచారాలు జరగకుండా నిర్మాణాత్మక చర్యలు చేపట్టాలని కలెక్టర్ రవి పఠాన్ శెట్టి ఆదేశించారు. కలెక్టరేట్‌లో శుక్రవారం ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ నివారణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి నెల ఆఖరి శుక్రవారం మండల స్థాయిలో పౌరుహక్కుల దినోత్సవాలను నిర్వహిస్తూ బడుగు బలహీన వర్గాలకు వారి హక్కుల గురించి చైతన్య పరచాలని సూచించారు. అత్యాచార కేసుల్లో విచారణ వేగవంతం చేయాలన్నారు. అడిషనల్ ఎస్పీ విజయభాస్కర్ మాట్లాడుతూ అత్యాచారాలపై ఎవరికి ఎటువంటి సమాచారం తెలిసిన పోలీసులకు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో జెసి కల్పనా కుమారి. డిఆర్ఓ వెంకటరమణ, ఆర్డీవోలు చిన్ని కృష్ణ, జయరాం, పరవాడ అనకాపల్లి నర్సీపట్నం డిఎస్పీలు. డిపిఓ శిరీష రాణి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అవినీతికి దూరంగా ఉండాలని జగన్ చెప్పడం విడ్డూరం

టిడిపి నేత నాగజగదీష్

ప్రజాశక్తి-అనకాపల్లి

మంత్రులు అవినీతికి దూరంగా ఉండాలని ఆర్థిక నేరస్తుడైన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చెప్పడం విడ్డూరంగా ఉందని టిడిపి పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు విమర్శించారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రాన్ని ఐదు జోన్లుగా విభజించి రాజు సామంత రాజులకు అప్పచెప్పినట్టు ఉత్తరాంధ్రను విజయసాయి రెడ్డికి అప్పగించారని, దీంతో ఆయన పంచభూతాలను ఆక్రమించుకుంటున్నారని విమర్శించారు. దీనిపై వివిధ రాజకీయ పక్షాలు ప్రశ్నిస్తే తన పేరుపై ఏమీ లేవని చెప్పడం మరింత హాస్యాస్పదమన్నారు. విజయసాయిరెడ్డి అవినీతి తారాస్థాయికి చేరడంతో రెండో కృష్ణుడు వైవి సుబ్బారెడ్డిని ప్రవేశపెట్టారని ఎద్దేవా చేశారు. అందరూ ఆలీబాబా 40 దొంగల లాగా తయారయ్యారని విమర్శించారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ఢిల్లీలో తాకట్టు పెట్టేందుకు ముఖ్యమంత్రి జగన్ రెడ్డి మంతనాలు చేస్తున్నారన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న డిప్యూటీ సిఎం బూడి

హెల్త్ క్లినిక్ భవనాలకు అదనంగా నిధులు

ప్రజాశక్తి - దేవరాపల్లి

రాష్ట్రంలోని వైయస్సార్ హెల్త్ క్లినిక్ భవనాలకు అదనంగా మరో రూ.3 లక్షలు చొప్పున మంజూరు చేసినట్లు ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు వెల్లడించారు. ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసేందుకు హెల్త్ క్లినిక్ భవనాలను అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు చెప్పారు. శుక్రవారం ఆయన దేవరాపల్లిలో జిల్లా పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా మంజూరైన పనుల ప్రగతి తదితర అంశాలపై ఆయన చర్చించారు.

ఆర్మ్‌డ్ రిజర్వ్ డిఎస్‌పిగా నాగేశ్వరరావు బాధ్యతల స్వీకరణ

బాధ్యతలు స్వీకరిస్తున్న నాగేశ్వరరావు

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి జిల్లా ఆర్మ్‌డ్ రిజర్వ్ డిఎస్పీగా పి.నాగేశ్వరరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. పోలీస్ శాఖలో 1996 బ్యాచ్‌కు చెందిన ఆయన ఉమ్మడి విశాఖ జిల్లాలో ఆర్మ్‌డు రిజర్వు విభాగంలో ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసి బదిలీపై విజయనగరం వెళ్లారు. అక్కడ పనిచేస్తూ ఉద్యోగోన్నతపై అనకాపల్లి జిల్లాకు బదిలీపై వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా ఎస్పీ గౌతమి శాలి, అదనపు ఎస్పీ విజయభాస్కర్‌ను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. బాధ్యతలు చేపట్టిన నాగేశ్వరరావుకు పలువురు పోలీస్ అధికారులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

రోడ్డుకు కేటాయించిన స్థలం అమ్మి మోసగించడంపై ఫిర్యాదు

ప్రజాశక్తి-చోడవరం

వెంచర్‌లో రోడ్డుకు కేటాయించిన స్థలం అమ్మకం చేసి మోసగించడంపై బాధితుడైన రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుని ఫిర్యాదు ప్రకారం... ఆర్మీ రిటైర్డ్ ఉద్యోగి తర్ర కృష్ణకు గాంధీ గ్రామంలో ఉన్న వెంచర్‌లో ఖాళీగా ఉన్న 150 గజాల స్థలాన్ని రూ.5 లక్షలకు చోడవరంకు చెందిన ఓ థియేటర్ యజమాని విక్రయించాడు. ఇటీవల కృష్ణ ఇల్లు నిర్మించుకుందామని సిద్ధమైన తరుణంలో వెంచర్‌లో ఉన్న మిగతావారు ఇది రోడ్డు స్థలమని, ఇక్కడ ఇల్లు నిర్మించడానికి వీలులేదని అడ్డుకున్నారు. దీంతో బాధితులు స్థానిక సర్పంచ్ గాడి అప్పారావు సహకారంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. తనకు న్యాయం చేయాలని కోరారు.

ఘనంగా తీర్థ మహోత్సవం

ప్రజాశక్తి- బుచ్చయ్యపేట : మండలంలోని నీలకంఠాపురం గ్రామంలో ఆంజనేయస్వామి 9వ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం తీర్థ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో అన్న సమారాధన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. తీర్థం సందర్భంగా ఎడ్ల పరుగు పందాలు పోటీలు నిర్వహించి, విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు.

ఎడ్ల పందెం నిర్వహిస్తున్న దృశ్యం

శంకుస్థాపన చేస్తున్న అధికారులు

పెట్రో వర్సిటీ ప్రహరీ నిర్మాణానికి భూమి పూజ

ప్రజాశక్తి-సబ్బవరం : మండలంలోని వంగలి గ్రామంలో ఏర్పాటు కానున్న ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీ(పెట్రోలియం యూనివర్సిటీ)నిర్మాణానికి హైకోర్టులో అడ్డంకులు తొలిగిపోవడంతో వర్శిటీ ప్రహరీ పున్ణనిర్మాణానికి శుక్రవారం భూమి పూజ చేశారు. ఎపిఐఐసి జోనల్ మేనేజర్ ఎస్.త్రినాథరావు, యూనివర్సిటీ రిజిస్ట్రార్ మురళీకృష్ణ, ఎంపీడీఓ రమేష్ నాయుడు భూమి పూజ చేశారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆకుల శ్రీహేమ గణేష్, కాంట్రాక్టర్ రఘు, రైతు సంఘం నాయకులు గవర రాము నాయుడు పాల్గొన్నారు.

46వ రోజుకు నేవీ నిర్వాసితుల ఆందోళన

ప్రజాశక్తి- రాంబిల్లి : తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎన్ఎఒబి నిర్వాసితులు నేవీ మెయిన్ గేట్ ముందు చేస్తున్న ఆందోళన 46వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఎనిమిది గ్రామాల నిర్వాసితులు రోడ్డు బైఠాయించి పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 46 రోజులుగా ఆందోళన చేస్తున్నా తమపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఎటువంటి కనికరం లేదా? అంటూ ప్రశ్నించారు. తక్షణమే జెట్టీ నిర్మాణం చేయాలని, అంత వరకు ఆధార్ ఆధారంగా నేవీ గేట్ లోపల నుంచి చేపల వేటకు అనుమతించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిర్వాసిత జెఎసి పెద్దలు పాల్గొన్నారు.

'రైతులకు అధిక ధర ఇస్తున్న హెరిటేజ్'

ప్రజాశక్తి-కశింకోట : పాడి రైతులకు అన్ని డెయిరీలకంటే హెరిటేజ్ డెయిరీ అధిక ధర చెల్లిస్తుందని మండలంలోని బయ్యవరం హెరిటేజ్ డెయిరీ అధ్యక్షులు ఎమ్.సాంబశివరావు అన్నారు. శుక్రవారం ఆయన బయ్యవరం పాల సేకరణ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతులకు హెరిటేజ్ డెయిరీ సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో హెరిటేజ్ డెయిరీ జోనల్ మేనేజర్ వి.దివాకరరావు రీజనల్ మేనేజర్ పి.నాగప్పారావు, మేనేజర్ శేషు, పాల్గొన్నారు.

విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి-చోడవరం : విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి చక్కగా చదువుకోవాలని చోడవరం సిఐ బి.శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం స్థానిక పోలీసులు చోడవరంలో స్పెషల్ డ్రైవ్ చేపట్టి పార్కులు, ఇతర ఖాళీ ప్రదేశాల్లో తిరుగుతున్న విద్యార్థులకు సత్ప్రవర్తనపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ చెడు స్నేహాలతో మాదక ద్రవ్యాలకు అలవాటు పడుతూ కొంతమంది విద్యార్థులు తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, అటువంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు.

అధికారుల నిర్లక్ష్యంతో పంట భూములకు నష్టం

ప్రజాశక్తి-అనకాపల్లి : జాతీయ రహదారుల అధికారులు పంట కాలువలకు ఆటంకం కలిగించిన కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోయారని అనకాపల్లి వ్యవసాయదారుల సంఘం ఉపాధ్యక్షులు భీశెట్టి కృష్ణ అప్పారావు ఆరోపించారు. సంఘ కార్యాలయంలో కార్యదర్శి విల్లూరి రాము అధ్యక్షతన శుక్రవారం జరిగిన సమావేశంలో కొణతాల శ్రీనివాసరావు, కాంద్రేగుల విశ్వేశ్వరరావు, కెప్టెన్ అప్పారావు, ఎంఎస్ఎస్ అప్పారావు, ఆళ్ల ఆదినారాయణ, బుద్ధ రాము, నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

జల్ జీవన్ మిషన్‌తో ఇంటింటికీ తాగునీరు

ప్రజాశక్తి-అనకాపల్లి : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జల్ జీవన్ మిషన్ కార్యక్రమం ద్వారా ఇంటింటికి తాగునీరు అందించనున్నట్లు జల్ జీవన్ మిషన్ డిఈఈ నాగేశ్వరరావు తెలిపారు. మండలంలోని ఎస్వీడీఎస్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామ కమిటీలను సమన్వయ పరచాలని, బ్యాంకు ఖాతాలు తెరవాలని, నీటి నాణ్యత ప్రమాణాలు తెలిపే పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌విడిఎస్ జెజెఎం ప్రాజెక్టు సిబ్బంది, జిల్లా సమన్వయకర్త పుల్లయ్య, నరేష్ పాల్గొన్నారు.

పరిహారం సొమ్ము స్వాహా చేసిన వైసిపి నేతపై ఫిర్యాదు

గతంలోనే కేసు నమోదైనా పురోగతి లేని వైనం

సిఐకి వినతిపత్రం ఇస్తున్న బాధితుడు మహాలక్ష్మి

ప్రజాశక్తి-చోడవరం

జగనన్న కాలనీకి సంబంధించి భూమిని కోల్పోయిన వ్యక్తికి ప్రభుత్వం ఇచ్చిన పరిహారం సొమ్ము రూ.72 లక్షలు స్వాహా చేసిన వైసిపి నాయకుడిపై బాధిత భూ యజమాని ఆబోతు మహాలక్ష్మి శుక్రవారం సిఐ బి.శ్రీనివాసరావుకు ఫిర్యాదు చేశారు. బాధితుని ఫిర్యాదు ప్రకారం... మండలంలోని వెంకన్నపాలెం గ్రామానికి చెందిన ఆబోతు మహాలక్ష్మికి చెందిన రెండు ఎకరాల డీ పట్టా భూమిని 2021లో జగనన్న ఇళ్ల స్థలాలకు ప్రభుత్వం తీసుకుంది. దీనికి పరిహారం కింద రూ.72 లక్షలు మహాలక్ష్మి బ్యాంక్ (గ్రామీణ బ్యాంకు) అకౌంట్‌లో ప్రభుత్వం జమ చేసింది. డబ్బులు పడిన విషయం మహాలక్ష్మికి తెలియదు. ఈ లోగా ఆ గ్రామ మాజీ సర్పంచ్, వైసిపి నాయకుడు జగనన్న ఇల్లు ఇప్పించానని, అందుకు సంబంధించిన డబ్బులు పడ్డాయని చెప్పి బాధితుడు మహాలక్ష్మిని బ్యాంకుకు తీసుకొని వెళ్లాడు. అక్కడ పలు కాగితాలపై సంతకాలు చేయించుకుని, బ్యాంక్ అధికారుల సమక్షంలో 2021 జనవరి 27న మహాలక్ష్మి అకౌంట్‌లో ఉన్న డబ్బులను తన అకౌంట్‌లోకి మళ్లించుకున్నాడు. తరువాత విషయం తెలుసుకున్న మహాలక్ష్మి కొందరు గ్రామస్తుల సహకారంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అప్పట్లో కేసు నమోదు చేసిన పోలీసులు బ్యాంకు, రెవెన్యూ అధికారులకు వివరాలు తెలియజేయాలని నోటీసులు పంపించారు. అయితే నాటి నుంచి ఇప్పటివరకు కేసులో ఎటువంటి పురోగతి లేదు. దీంతో మహాలక్ష్మి శుక్రవారం చోడవరం వచ్చి స్థానిక సిఐ బి శ్రీనివాసరావుకు వినతిపత్రం అందించాడు. తమకు న్యాయం చేయాలని కోరాడు.

టిడిపి అధికారంలోకొస్తే అన్న క్యాంటీన్లు తెరిపిస్తాం

ప్రజాశక్తి-అనకాపల్లి

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే వైసిపి మూసివేసిన అన్న క్యాంటీన్లను మళ్లీ తెరిపిస్తామని మాజీ శాసనసభ్యులు పీల గోవింద సత్యనారాయణ అన్నారు. జివిఎంసి 83వ వార్డు ఇన్చార్జి బొద్దపు ప్రసాద్, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి సబ్బవరపు గణేష్ ఆధ్వర్యంలో భీముని గుమ్మంలో శుక్రవారం జరిగిన ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. వైసిపి ప్రభుత్వం ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించారని, ఎస్సీ కార్పొరేషనుకు నిధులు లేకుండా చేసిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పోలవరపు త్రినాథ్, పోతల శ్రీనివాసరావు, దొడ్డి రాము పాల్గొన్నారు.

వాడ్రాపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న టిడిపి కార్యకర్తలు

మునగపాక రూరల్ : అధిక ధరలు పెంచి సామాన్య ప్రజల నడ్డి విరిచే పరిస్థితి నేడు రాష్ట్రంలో నెలకొందని తెలుగు రైతు జిల్లా కార్యదర్శి మల్ల వరాహ నర్సింగరావు అన్నారు. మండలంలోని వాడ్రాపల్లి గ్రామంలో శుక్రవారం ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కాంద్రేగుల నూక అప్పారావు, మల్ల శేషు, ఒంపోలు సీతప్పారావు, మల్ల అప్పలనాయుడు పాల్గొన్నారు.

బుచ్చయ్యపేట : జగన్ తుగ్లక్ నిర్ణయాలతో రాష్ట్రం అధోగత పాలైందని టిడిపి చోడవరం నియోజకవర్గ ఇన్చార్జ్ బత్తుల తాతయ్య బాబు అన్నారు. ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం శుక్రవారం బుచ్చయ్యపేట, నీలకంఠాపురం గ్రామాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గోకవాడ కోటేశ్వరరావు, డొంకిన అప్పలనాయుడు, ముచ్చకర్ల తాతీలు, సాయం శేషు సిరిగిరి శెట్టి శ్రీరామ్మూర్తి గణపతిరాజు బాబు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - దేవరాపల్లి : మండలంలోని ములకలాపల్లి సహకార సొసైటీ పరిధిలోని, వేచలం ఆర్‌బికె కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈసందర్భంగా జడ్పిటిసి సభ్యులు కర్రి సత్యం, వేచలం సర్పంచ్ నాగిరెడ్డి శరారినాయుడు, కొత్త పెంట ఎంపీటీసీ సభ్యురాలు మజ్జి దేవి, వేచలం ఎంపీటీసీ సభ్యురాలు రెడ్డి శ్రీలక్ష్మి, పిఎసిఎస్ సీఈవో మజ్జి వెంకటరావు, మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రెడ్డి బలరాం, మజ్జి రాజు, పిఎసిఎస్ డైరెక్టర్లు వేచలం సూరిబాబు, మైచర్ల నారాయణరావు పాల్గొన్నారు.

సిసి రోడ్డుకు శంకుస్థాపన

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి బైపాస్ రోడ్డు ఏపీఎస్ఈబీ కాలనీలో రూ.8.60 లక్షలు జీవీఎంసీ నిధులతో చేపట్టే సిసి రోడ్డు నిర్మాణానికి శుక్రవారం కార్పొరేటర్ మందపాటి సునీత, వైసిపి పట్టణ అధ్యక్షులు మందపాటి జానకి రామరాజు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక ఎంపీ డాక్టర్ సత్యవతి కృషితో ఈ నిధులు మంజూరైనట్లు చెప్పారు. మంత్రి గుడివాడ అమర్నాథ్ కృషితో అనకాపల్లి జోన్ పరిధిలో డ్రైనేజీలు రహదారులు, పార్కుల నిర్మాణాలు అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విష్ణుమూర్తి, డాక్టర్ రామ్మూర్తి, డాక్టర్ జగన్మోహన్రావు, జీవీఎంసీ ఈఈ చిరంజీవి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రవి, వైసిపి సీనియర్ నాయకులు కొణతాల మురళి కృష్ణ, పి మురళి పాల్గొన్నారు.

మత రాజ్యంగా మార్చడానికి బిజెపి ప్రయత్నం

ప్రజాశక్తి- మునగపాక రూరల్ : భారతదేశాన్ని హిందూ మత రాజ్యంగా మార్చాలని మతతత్వ బిజెపి ప్రయత్నిస్తోందని సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ అన్నారు. స్థానిక నందీశ్వర కళా ప్రాంగణం వద్ద సిపిఐ మండల కమిటీ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులం, మతం, ఒకే భాష ఒకే చట్టం అంటూ మన రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతోందన్నారు. సిపిఐ నాయకులు మల్ల మాధవరావు, దొరబాబు సన్యాసినాయుడు, పెంటకోట సత్యనారాయణ, ఆడారి రామారావు, ఎం సత్యనారాయణ, మల్ల సతీష్ పాల్గొన్నారు.

నగేష్ కుటుంబానికి రూ.15 వేలు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండలంలోని ఎం.అలమండ గ్రామంలో కొన్ని నెలల క్రితం చికెన్ దుకాణం కాలిపోగా, బాధితుడైన వైసిపి నాయకులు వనం నగేష్ కుటుంబానికి టిడిపి మాడుగుల నియోజకవర్గం నాయకుడు పైలా ప్రసాదరావు శుక్రవారం రూ.15వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పోతల పాత్రునాయుడు, పోతల మహేష్, ఎల్లపు శంకర్రావు, బండారు రమణ, సూరెడ్డి గోవింద, బండారు గోవిందు, పైలా నాయుడు, లెక్కల సత్యనారాయణ, తేడా చిన్న, కడిమి నగేష్, పైలా యువసేన మండల అధ్యక్షుడు గర్రెడ్డి కొండలరావు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి వెంకట పద్మలక్ష్మి

ఉపాధి హామీ పనులు వెంటనే ప్రారంభించాలి

ప్రజాశక్తి - పరవాడ : ఉపాధి హామీ పథకం కింద పనులను వెంటనే ప్రారంభించాలని ఎంపిపి పైలా వెంకట పద్మలక్ష్మి ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మండలంలో ఉపాధి హామీ పనులపై సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిబ్బంది సమన్వయం చేసుకొని ప్రతి గ్రామంలోని సర్పంచులతో, ఎంపీటీసీలతో సంప్రదింపులు జరిపి పనులు ప్రారంభించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో హేమ సుందర్ రావు, జడ్పిటిసి పిఎస్.రాజు, వైసిపి రాష్ట్ర సిఇసి సభ్యులు పైల శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీలు బంధం నాగేశ్వరరావు, బూస అప్పలరాజు, ఏపిఒ భాగ్యలత పాల్గొన్నారు.

పిసినికాడ ప్రధాన కాలువకు శంకుస్థాపన

ప్రజాశక్తి-అనకాపల్లి : మండలంలోని పిసినికాడ ప్రధాన కాలువ నిర్మాణానికి శుక్రవారం మండల పరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.15 లక్షలు పంచాయితీ నిధులతో దీనిని నిర్మిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎల్లపు వెంకట రమేష్, ఎంపీటీసీ సభ్యురాలు మొల్లేటి హైమ శివాజీ, దాడి రాము, గ్రామ కార్యదర్శి బి.అరుణ, వార్డు సభ్యులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

జనసేన క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి- కె.కోటపాడు : జనసేన పార్టీ రూపొందించిన 2023 క్యాలెండర్‌ను మండల కేంద్రంలో శుక్రవారం జనసేన నాయకులు కుంచ అంజిబాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాడుగుల నియోజకవర్గంలో సీనియర్ నాయకులు రాయపురెడ్డి కృష్ణ ఆధ్వర్యంలో ప్రతి ఇంటికీ క్యాలెండర్ పంపిణీ చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మజ్జి ఈశ్వరరావు, రాజు, గణేష్, శ్రీను, సూర్య, మూర్తి, వరహాల రాజు, ముత్యాల నాయుడు, రఫీ, గబ్బర్ సింగ్ పాల్గొన్నారు.

డివిఎంసి నూతన కమిటీ ఏర్పాటు

ప్రజాశక్తి- అనకాపల్లి, దేవరాపల్లి : అనకాపల్లి జిల్లా ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ నూతన కమిటీని నియమిస్తూ జిల్లా అధికారులు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. కమిటీ సభ్యులుగా అనకాపల్లి మండలానికి చెందిన రేపాక మధుబాబు, దేవరాపల్లికి చెందిన కాటపల్లి అప్పారావు, ఎన్జీవో కేటగిరి తరపున కొటాన వెంకటరమణకు జిల్లా ఎస్సీ వెల్ఫేర్ అధికారి టి.అజయ్ బాబు నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రవి పఠాన్ శెట్టి అధ్యక్షతన శుక్రవారం అనకాపల్లిలో తొలి డివిఎంసి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ చట్టాన్ని పటిష్టపరిచేందుకు అధికార యంత్రాంగంతో కలిసి కృషి చేస్తామని తెలిపారు. డివిఎంసి సభ్యులుగా నియామకం పట్ల పలు దళిత సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశాయి. కొత్త సభ్యులకు అభినందులు తెలిపాయి.

తప్పెటగుళ్లు ఆర్గనైజర్ రమణకు సత్కారం

ప్రజాశక్తి-కశింకోట : కసింకోట గ్రామానికి చెందిన తప్పెటగుళ్లు ఆర్గనైజర్ పల్లా రమణను పడమటమ అమ్మవారి ఉత్సవ కమిటీ ఆధ్వర్యాన శుక్రవారం కస్పా వీధిలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ పల్లా రమణ తప్పెటగుళ్ళ కళాకారులను గుర్తించి వారి కళా నైపుణ్యాన్ని పెంపొందించడానికి కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు ద్వారపురెడ్డి పరమేశ్వర రావు, సిరిరెడ్డి శ్రీనివాసరావు, కలగా శివానంద్, సూరా భాస్కర్ అప్పారావు, నడిపల్లి సన్యాసిరావు, గొంతున రమణాజీ పాల్గొన్నారు.

రమణను సత్కరిస్తున్న పడమటమ్మ కమిటీ సభ్యులు

సొంతింటి కల సాకారమే లక్ష్యం

సదస్సులో మాట్లాడుతున్న కౌన్సిలర్ రామకృష్ణ

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్ : పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు అర్హతే ప్రాతిపదికన ఇళ్లస్థలాలు కేటాయించి, ఇళ్ల నిర్మాణాలను చేపట్టి, లబ్ధిదారులకు ముఖ్యమంత్రి జగన్ అందజేస్తున్నారని కౌన్సిలర్ కోనేటి రామకృష్ణ అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు, లబ్ధిదారులకు టిడ్కో ఇళ్ల కేటాయింపు అంశాలపై రామకృష్ణ అధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ రామకృష్ణ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధి ప్రతి లేఅవుట్‌లోనూ మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో మహిళలు, హౌసింగ్ లబ్ధిదారులు, డ్వాక్రా ఆర్‌పిలు, వైసిపి నేతలు యాదగిరి, శేషుబాబు, ఎల్లేటి శీను. కిల్లాడ లోవ, పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

బహుమతులు అందజేస్తున్న హెచ్‌ఎం భారతి

ప్రజాశక్తి-గొలుగొండ : మండలంలోని మేజర్ పంచాయతీ ఏజెన్సీ లక్ష్మీపురంలో జూనియర్ కళాశాల, ఉన్నత పాఠశాల విద్యార్థులకు సత్యసాయి జయంతి ఉత్సవాల్లో భాగంగా వ్యాసరచన పోటీలు నిర్వహించారు. వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న 80 మంది విద్యార్థులకు గాను గెలుపొందిన ఎనిమిది మంది విద్యార్థులకు సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో సర్టిఫికెట్లు, షీల్డ్ బహుమతులను ప్రిన్సిపల్ గంగరాజు, హెచ్ఎం భారతి అందజేశారు. కార్యక్రమంలో ఏఎల్.పురం, కొంకసింగి, పాత కృష్ణదేవి పేట గ్రామాల భజన మండలి సభ్యులు, సమితి కన్వీనర్లు, సత్యసాయి సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు

పింఛన్ల పరిశీలన

ప్రజాశక్తి -నక్కపల్లి : మండలంలోని రాజయ్యపేట గ్రామంలో శుక్రవారం ఎంపిడిఒ సీతారామరాజు సామాజిక పింఛన్లు తనిఖీ చేపట్టారు.ఇటీవల కొత్తగా మంజూరైన పింఛన్లకు సంబంధించి లబ్ధిదారుల ధ్రువీకరణ పత్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వచ్చే నెల నుండి రూ.2750 లు చొప్పున పింఛన్ అందజేస్తామన్నారు. అలాగే కొత్తగామంజూరైన పింఛన్లను కూడా ఇస్తామన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ ,వెల్ఫేర్ అసిస్టెంట్ లబ్ధిదారులు పాల్గొన్నారు

సిబ్బంది అందుబాటులో ఉండాలి

ప్రజాశక్తి -కోటవురట్ల : సచివాలయ సిబ్బంది ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఎంపిడిఒ చంద్రశేఖర్ సూచించారు. శుక్రవారం మండలంలో రాజుపేట, చౌడువాడ, గొట్టువాడ, గ్రామ సచివాలయాలను సందర్శించారు. ఆయా గ్రామాల్లో పింఛన్ లబ్ధిదారుల ధ్రువపత్రాలు పరిశీలించారు. గ్రామ కార్యదర్శి నరసింహమూర్తి గ్రామ సర్పంచులు గోపాలకృష్ణ, నూకరత్నం, సిబ్బంది పాల్గొన్నారు.

పిఆర్‌టియు సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి- చీడికాడ : మండలంలోని పలు ఉన్నత పాఠశాలల్లో పిఆర్‌టియు సభ్యత్వ నమోదును శుక్రవారం చేపట్టారు. యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొజ్జ రామారావు, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దూది శ్రీనివాస్, ఇమంది ప్రసాద్ జిల్లా కార్యదర్శి దొడ్డి శ్రీనివాస్, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

నత్తనడకన జగనన్న ఇళ్ల నిర్మాణాలు

నిర్దేశిత గడువులోగా గృహాల అప్పగింత అనుమానమే
అధికారుల పర్యవేక్షణ కరువై పనుల్లో నాణ్యతాలోపం
ఆవేదన చెందుతున్న జగనన్న ఇళ్ల లబ్ధిదారులు

రోలుగుంటలో ఇంకా భూమిలోనే ఉన్న జగనన్న ఇళ్ల నిర్మాణాలు

ప్రజాశక్తి-రోలుగుంట : అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే జగనన్న ఇళ్ల నిర్మాణాలు నత్తనడకన సాగుతున్నాయని రోలుగుంట మండల కేంద్రంలో పాత స్టోన్ క్రషర్ వద్ద నిర్మిస్తున్న 30 ఇళ్ల లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, రాజకీయ నాయకులు కలిసి మూడు లక్షల 5వేలకు ఒక్కొక్క ఇంటిని నిర్మించి లబ్ధిదారునికి అప్పజెప్పడానికి, జనవరి నాటికి గృహ ప్రవేశాలు జరుపుకోవడానికి ఒప్పందం కుదుర్చుకున్నారన్నారు. గుత్తేదారుడు నిర్మాణం చేపట్టే సమయంలో హౌసింగ్ అధికారులు దగ్గర నుండి పని చేయించలేదని వారంటున్నారు. ఆ కారణంగా నిర్మాణ పనుల్లో నాణ్యత లోపించడంతోపాటు, అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే నిర్మాణాలు నత్తనడకన సాగాయన్నారు. ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసి, అప్పగించేందుకు అప్పట్లో కుదుర్చుకున్న ఒప్పందం మేరకు మరో నెలరోజులు కూడా గడువు లేదని, ఇలాగైతే ఇళ్ల నిర్మాణాలు ఎప్పటికి పూర్తవుతాయని లబ్ధిదారులు వాపోతున్నారు. ప్రభుత్వం ఇచ్చే రూ.1.80లక్షలను కలుపుకుని, తామిచ్చే రూ.1లక్షా 25వేలతో స్వయంగా తామే ఇళ్ల నిర్మించుకునేవారమని, వారికి కట్టిన 25వేలు రావనే భయంతోనే నిర్మాణం ఆలస్యంగా జరిగినా ఏం చేయాలో తెలియక సతమతమౌతున్నామని లబ్ధిదారులు వాపోతున్నారు. ఈ విషయమై జిల్లా అధికారులు స్పందించి త్వరితగతిన నిర్మాణం చేపట్టాలన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సాయం

బాధితులకు సాయం అందిస్తున్న స్నేహాంజలి ప్రతినిధులు

ప్రజాశక్తి- చీడికాడ : గ్రామీణ ప్రాంతాల్లో ఇబ్బందుల్లో ఉన్న పేదవారికి తోచిన సహాయం అందించాలన్న ఆశయంతో నెలకొల్పిన 'స్నేహాంజలి ఫర్ పూర్' ఆర్గనైజేషన్ పిలుపుమేరకు అసోం గౌహతిలో పటాషిల్ జిఎంసి కాలనీలో శుక్రవారం జరిగిన అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థికసాయం అందించారు. ఆర్గనైజేషన్ సభ్యుడు, ఖండివరం పంచాయతీ కార్యదర్శి మాచి వీర్రాజు ఆధ్వర్యంలో విరాళాలు సేకరించి, అసోంలోని అగ్నిప్రమాదబాధిత 60 తెలుగు కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. వెయ్యి చొప్పున ఆర్థిక సాయం అందించారు. సేకరించిన మొత్తం విరాళాలు రూ. 62,080లను అసోంలోని ఆర్గనైజేషన్ ప్రతినిధుల ద్వారా బాధితులకు అందజేసామని వీర్రాజు తెలిపారు.స్వచ్ఛందంగా విరాళాలు అందించినదాతలకు వీర్రాజు ధన్యవాదాలు తెలిపారు

విద్యార్థులకు వడ్డిస్తున్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంపిడిఒ

మధ్యాహ్న భోజనం తనిఖీ

ప్రజాశక్తి -నక్కపల్లి : మండలంలోని రాజయ్యపేటలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ఎంపిడిఒ సీతారామరాజు శుక్రవారం తనిఖీ చేశారు. విద్యార్థులకు అందించే భోజనాన్ని రుచి చూశారు. కొత్త మెనూ ప్రకారం విద్యార్థులకు ప్రతిరోజూ నాణ్యమైన భోజనాన్ని అందించాలని నిర్వాహకులకు సూచించారు. శుచి, పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు .

ఉపమాక వెంకన్న ఆలయంలో ధనుర్మాసోత్సవాలకు శ్రీకారం

జేగంట కొట్టి ఉత్సవాలను ప్రారంభిస్తున్న ప్రధానార్చకులు

ప్రజాశక్తి -నక్కపల్లి : ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన ఉపమాక వెంకన్న ఆలయంలో శుక్రవారం రాత్రి ధనుర్ లగ్న ప్రారంభంతో ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. శుక్రవారం ఉదయం శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి గోదాదేవి అమ్మవారి మూలమూర్తులకు ఉత్సవమూర్తులకు ఆలయ అర్చకులు గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులు, సంకర్షణపల్లి రాజగోపాల కృష్ణమాచార్యులు, పీసపాటి వెంకట శేషాచార్యులు, భాగవతం గోపాల ఆచార్యులు ఆధ్వర్యంలో తిరుమంజన (అభిషేకం) కార్యక్రమములు, నూతన వస్త్ర అలంకరణలు నిర్వహించారు. సాయంత్రం గరుడాద్రి పర్వతంపై గల వెంకటేశ్వరస్వామి మూలవిరాట్ కు ప్రత్యేక అభిషేకాలు, కొండ దిగువన గల ఆలయాలలోనూ, ఉపాలయాలలోనూ సాయంకాల అర్చనలు పూర్తి చేసిన తర్వాత సాయంత్రం 6.18 గంటలకు ధనుర్ లగ్న ప్రారంభ సూచకంగా అర్చకులు ఘంటానాదం చేశారు. ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి వేర్వేరు వాహనాలలో గోదాదేవి అమ్మవారిని పల్లకీలోను అధిష్టింప చేసి నెల రోజులపాటు ప్రతిరోజూ ఉదయం వేళల్లో గ్రామ తిరువీధి సేవలు నిర్వహిస్తామని ఆలయ ప్రధాన అర్చకులు ప్రసాద్ ఆచార్యులు తెలిపారు. జనవరి రెండవ తేదీ నుండి ఆలయంలో రాపత్తు అధ్యయన ఉత్సవాలను పది రోజుల పాటు నిర్వహిస్తామన్నారు. స్వామి విశేష ఉత్సవంలో భాగంగా జనవరి 14న భోగి పండుగ సందర్భంగా గోదా రంగనాదుల కల్యాణం, 15న సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని శేషతల్ప వాహనంలో స్వామి తిరువీధిసేవ ,16న కనుమ సందర్భంగా సాయంత్రం గరుడాద్రి పర్వతం చుట్టూ గిరి ప్రదక్షిణ నిర్వహణకు టిటిడి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందన్నారు.

నెలరోజుల్లోనే ఆర్‌డిఒ బదిలీ

కొత్త ఆర్‌డిఒ భవాని శంకర్

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్ : విధుల్లో చేరి నెల రోజులు పూర్తికాకుండానే నర్సీపట్నం ఆర్‌డిఒ జయరాంను బదిలీ చేసారు. నర్సీపట్నం ఆర్‌డిఒ జయరాంను తిరిగి అనకాపల్లి సుజల స్రవంతి ప్రాజెక్టుకు ప్రత్యేక ఉపకలెక్టర్‌గా నియమిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. అంతకు ముందు ఇక్కడి నుంచి ముఖ్యమంత్రి కార్యాలయం పిఎంయూ సహాయ కార్యదర్శిగా బదిలీ అయిన భవానీశంకర్‌ను తిరిగి నర్సీపట్నం ఆర్‌డిఒగా నియమించడం, విధుల్లో చేరడం చకాచకా జరిగిపోయాయి. వాస్తవానికి ప్రస్తుతం బదిలీ అయినా ఆర్‌డిఒ జయరాంను అప్పట్లో సుజల స్రవంతి ప్రాజెక్టుకు డిసిగా నియమించినప్పటికీ , గత నెల 18న ఆర్‌డిఒగా బాధ్యతలు స్వీకరించారు. ఇంతలో ఏమైందేమోగానీ జయరాంను మళ్లీ అప్పట్లో నియమించిన స్థానానికి మళ్లీ బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభం

రెస్టారెంట్ ప్రారంభోత్సవంలో మున్సిపల్ చైర్పర్సన్ ధనలక్ష్మి

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్ : విశాఖపట్నం వెళ్లే ప్రధాన రహదారికి అనుకోని ఉన్న విశాలమైన స్థలంలో కృష్ణ ప్యాలెస్ ప్రాంతంలో నాయుడుగారి కుండ బిర్యాని ఫ్యామిలీ రెస్టారెంట్‌ను చైర్‌పర్సన్ ఆదిలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన, రుచికరమైన ఆహార పదార్థాల సరసమైన ధరల్లో అందించి, తద్వారా వ్యాపారాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. రెస్టారెంట్ అధినేతలను సిబ్బందిని అభినందించారు.

రెస్టారెంట్ యాజమాన్య ప్రతినిధులు మాట్లాడుతూ రెస్టారెంట్ల వ్యాపారంలోకి అడుగిడి ఇప్పటివరకు 23 బ్రాంచ్‌లు ప్రారంభించామని, కస్టమర్ల ప్రయోజనాలకు ప్రాధాన్యతనివ్వడం వల్లే వారి ఆదరాభిమానాలను చూరగొంటున్నామన్నారు. ఏజెన్సీ ముఖ ద్వారమైన నర్సీపట్నంలో కొత్త బ్రాంచ్ ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు తమరాన నాయుడు ధనిమిరెడ్డి నాగు గొలుసు నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్ : మున్సిపాలిటీలో పరిధిలోని 12 వార్డులో రూ.7లక్షలతో రెండు సిసి రోడ్లకు, అలాగే 19వ వార్డులో రూ.పది లక్షలతో సిసి రోడ్డు, 20వ వార్డులో కాలువ నిర్మాణ పనులకు మున్సిపల్ చైర్‌పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో అన్ని వార్డులను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. మున్సిపాలిటీని మరింత అభివృద్ధి చేసేందుకు అవసరమైన నిధులు కేటాయిస్తామన్నారు. కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షులు యాకా శివ, యూత్ విభాగం అధ్యక్షులు ధనిమిరెడ్డి ప్రసాద్, వైసిపి నాయకులు, మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

నిరుద్యోగులకు ఉచిత శిక్షణ, ఉద్యోగావకాశాలు

ప్రజాశక్తి-రోలుగుంట : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా నిరుద్యోగులకు ఉచిత శిక్షణ, ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నట్లు ఎంపిడిఒ కె.ప్రభాకరరావు తెలిపారు. స్కిల్ డెవలప్‌మెంట్ రీజనల్ కోఆర్డినేటర్ శ్రీనివాసరావుతో కలిసి మాట్లాడారు. నిబంధనల మేర టెన్త్ నుంచి డిగ్రీ, డిప్లమో, బీటెక్ తదితర సాంకేతిక విద్య చదివి, ఏ విధమైన ఉద్యోగాలు లేని వారు ఈ సంస్థ రీజనల్ కోఆర్డినేటర్ 9133203064ను సంప్రదించి అవకాశం వినియోగించు కోవాలని ఎంపిడిఒ కోరారు.

380వ రోజుకు మత్స్యకారుల ధర్నా



ఆందోళన చేస్తున్న మత్స్యకారులు

ప్రజాశక్తి -నక్కపల్లి : హెటిరో పైప్‌లైన్‌కు వ్యతిరేకంగా మత్స్యకార జెఎసి ఆధ్వర్యంలో చేపట్టిన శాంతియుత మహాధర్నా శుక్రవారం నాటికి 380వ రోజుకు చేరింది .శిబిరం వద్ద మత్స్యకారులు పైప్‌లైన్‌కు వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. మత్స్యకారుల జీవన విధానానికి నష్టం కలిగించే పైప్‌లైన్‌కు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతులు ఇవ్వకూడదని డిమాండ్ చేశారు. సమస్య శాశ్వతంగా పరిష్కారం అయ్యేవరకు ఆందోళన కొనసాగిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మత్స్యకార నాయకులు పిక్కి స్వామి, వాసిపిల్లి నూకరాజు, గోసల స్వామి పాల్గొన్నారు .

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్ : స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, తూనిక యంత్రాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ ఆదిలక్ష్మి, ఎంపిపి సుర్ల రాజేశ్వరి, వైస్ ఎంపిపి యిన్నం రత్నం శుక్రవారం ప్రారంభించారు. ఎపిఎం పార్వతీ భాయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ ఆదిలక్ష్మి మాట్లాడుతూ దళారుల బారిన పడకుండా, ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు రైతుల నుండి నేరుగా ధాన్యం కొనుగోలు చేసేందుకు రైతు భరోసాకేంద్రాల్లో ధాన్యం సేకరణ ప్రారంభించినట్లు తెలిపారు.

ఎంపిపి సుర్ల రాజేశ్వరి మాట్లాడుతూ పూర్తి స్థాయిలో రైతుకు మద్దతు ధర అందించేందుకే రైతుల నుంచి నేరుగా ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు ప్రారంభిందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో అగ్రికల్చర్ ఎడి మోహన్ రావు, అప్పారావు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మల్ల గణేష్, మార్కెట్ యార్డ్ సెక్రటరీ వెంకటేశ్వరరావు, ఎఇఒ శ్రీహరి వెలుగు సిసిలు, విఎఎలు పాల్గొన్నారు.

బికె.పల్లిలో 'ఇదేం ఖర్మ రాష్ట్రానికి'

నిరసన వ్యక్తం చేస్తున్న టిడిపి నేతలు

ప్రజాశక్తి- కోటవురట్ల : మండలంలో బికేపల్లి గ్రామంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ నాయకులు స్థానిక సర్పంచ్ లింగన్న నాయుడు ఆధ్వర్యంలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో మహిళలు, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైసిపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ నిరసన నినాదాలు చేశారు. వచ్చే ఎన్నికల్లో జగన్ నేతృత్వంలోని వైసిపి ప్రభుత్వాన్ని సాగనంపాలని పిలుపునిస్తూ, ఇంటింటా ప్రజలకు అవగాహన కల్పించారు.

హెచ్‌పిసిఎల్‌లో హక్కుల సాధనకు ఐక్య ఉద్యమాలు

మహాసభలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జగ్గునాయుడు

సమావేశంలో మాట్లాడుతున్న జగ్గునాయుడు

ప్రజాశక్తి -ములగాడ : హెచ్‌పిసిఎల్‌లో స్థానికులకు ఉపాధి, కార్మిక హక్కుల సాధన కోసం ఐక్య ఉద్యమాలు నిర్వహించాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఎం.జగ్గునాయుడు పిలుపునిచ్చారు. హెచ్‌పిసిఎల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (సిఐటియు) మహాసభ వెంకన్నపాలెంలోని సిఐటియు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగ్గునాయుడు హాజరై మాట్లాడారు. హెచ్‌పిసిఎల్ విశాఖ రిఫైనరీలో రూ.26,000 కోట్ల పెట్టుబడితో విస్తరణ పనులు జరుగుతున్నాయని, వేలాది మంది కాంట్రాక్టు కార్మికులు అవసరమని తెలిపారు. స్థానికులకు 75 శాతం ఉపాధి కల్పిస్తామని రాష్ట్ర ప్రభుత్వం చట్టం చేసినా హెచ్‌పిసిఎల్‌లో అమలుకు నోచుకోవడంలేదన్నారు. వలస కార్మికులను పెద్ద ఎత్తున నియమించి, స్థానికుల ఉపాధిని దెబ్బతీస్తుందని చెప్పారు. పనులు తగ్గిన చోట్ల ముందు స్థానికులనే తొలగిస్తున్నారని తెలిపారు. వలస కార్మికులను నిలువు దోపిడీ చేసి యాజమాన్యాలు లబ్ధిపొందుతున్నాయన్నారు. హెచ్‌పిసిఎల్ ప్రమాదాలకు, కాలుష్యానికి స్థానికులు బలి అవుతున్నా ఉపాధి మాత్రం కొద్దిమందికే లభిస్తోందని తెలిపారు. అన్ని కార్మిక సంఘాలు ఏకతాటిపై నిలిచి స్థానికులకు ఉపాధి సాధించాలన్నారు.

సిఐటియు మల్కాపురం జోన్ కార్యదర్శి ఆర్.లక్ష్మణమూర్తి మాట్లాడుతూ, ప్రతినెలా 10వ తేదీలోపు జీతాలు చెల్లించాల్సి ఉన్నా నెలాఖరు వరకు ఇవ్వడంలేదని, కొన్ని సంస్థల్లో 2, 3నెలలు జీతాలు చెల్లించడంలేదని విమర్శించారు. ప్రతి కార్మికునికీ ప్రయాణ ఖర్చులు కింద రోజుకు రూ.80 ఇవ్వాలని హెచ్‌పిసిఎల్ యాజమాన్యం సర్క్యులర్ జారీచేసినా కాంట్రాక్టర్లు అమలు చేయడంలేదని తెలిపారు. మంచినీరు, భోజన, విశ్రాంతి గదులు, సబ్సిడీ క్యాంటీన్, మరుగుదొడ్ల తదితర సదుపాయాలు లేవని, వీటిపై హెచ్‌పిసిఎల్ యాజమాన్యం దృష్టిసారించాలని డిమాండ్ చేశారు. మహాసభలో సిఐటియు జోన్ అధ్యక్షులు కె.పెంటారావు, సహాయ కార్యదర్శి పి.పైడిరాజు ప్రసంగించారు.

తీర్మానాలు

మహాసభలో ప్రతినిధులు పలు తీర్మానాలు చేశారు. స్థానికులు 75 శాతం ఉపాధి అవకాశాలు కల్పించాలని, కార్మిక చట్టాలు, పని ప్రదేశాల్లో కనీస సదుపాయాలు అమలు చేయాలని, సంస్థ నుంచి కాలుష్యాన్ని పూర్తిగా అరికట్టి ప్రజల ఆరోగ్యాలు కాపాడాలని, స్థానికులకు ఉపాధి, కార్మిక హక్కులు సాధనకు ఐక్య ఉద్యమాలు నిర్వహించాలని తీర్మానాలు చేశారు. హెచ్‌పిసిఎల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (సిఐటియు)కు బాధ్యునిగా ఉన్న బిఎస్ఆర్ మూర్తిని తొలగించామని, హెచ్‌పిసిఎల్ సిఐటియుతో ఇతనికి సంబంధంలేదని పేర్కొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

హెచ్‌పిసిఎల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (సిఐటియు) గౌరవాధ్యక్షులుగా ఎం.జగ్గునాయుడు, అధ్యక్షులుగా ఆర్.లక్ష్మణమూర్తి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎస్.కృష్ణారావు, ప్రధాన కార్యదర్శిగా జి.నరేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎ.మహేంద్ర, ఉపాధ్యక్షులుగా ఎస్.వాసు, ఎ.రమణ, సహాయకార్యదర్శులుగా డి.ప్రేమ్‌కుమార్, కోశాధికారిగా కె.నగేష్‌తో పాటు మరో 21మంది ఆఫీస్ బేరర్లుగా ఎన్నికయ్యారు.

వైజాగ్ టెక్ సమ్మిట్‌కు ఏర్పాట్లు

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో శ్రీనుబాబు, తదితరులు

ప్రజాశక్తి - విశాఖపట్నం : వచ్చే ఏడాది విశాఖలో జరుగనున్న వైజాగ్ టెక్ సమ్మిట్‌కు కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందించేందుకు అంగీకరించిందని పల్సస్ గ్రూపు సిఇఒ గేదెల శ్రీనుబాబు పేర్కొన్నారు. ఆయన ఆధ్వర్యంలో చేపట్టనున్న ఈ సదస్సుకు సంబంధించి ఇప్పటికే ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఢిల్లీలోని పార్లమెంట్ ఆవరణలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ను ఈ మేరకు గురువారం ఆయన మర్యాదపూర్వకంగా కలిసి గ్లోబల్ టెక్ సమ్మిట్ లక్ష్యాన్ని వివరించారు. సమ్మిట్‌ను ఈ నెలాఖరులో హైదరాబాద్‌లోనూ, జనవరి నెలాఖరున ముంబయి, ఆ తర్వాత లండన్ వంటి ప్రధాన నగరాల్లో నిర్వహించనున్నామన్నారు. వీటికి వైజాగ్ టెక్ సమ్మిట్ రోడ్డు మ్యాప్ వంటిదని పేర్కొన్నారు.

మత్స్యకారులకు టిడిపి అండ

ధర్నాలో మాట్లాడుతున్న తెలుగు మహిళ అనిత

ప్రజాశక్తి -యస్ రాయవరం : మండలంలోని వాకపాడు పంచాయితీ పరిధిలోని నేవల్ బేస్ నిర్వాసిత గ్రామమైన బంగారమ్మపాలెం మత్స్యకారులకు టిడిపి అండగా వుంటుందని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యురాలు, తెలుగు మహిళ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత భరోసానిచ్చారు.. శుక్రవారం మధ్యాహ్నం వాకపాడు గ్రామంలో మత్స్యకారులు చేపట్టిన ధర్నాలో వంగలపూడి అనిత పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మత్స్యకారులను ఉద్దేశించి అనిత మాట్లాడుతూ మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లకుండా ఆంక్షలు విధించి ప్రభుత్వం మత్స్యకారుల జీవనోపాధిని హరించిందన్నారు. దేశ రక్షణకు ఉపయోగపడతుందనే లక్ష్యంతో ఎన్ఎఒబికి భూములు ఇచ్చి జీవనోపాధి కోల్పోయిన నిర్వాసిత మత్స్యకారులు 5 రోజులుగా తమ న్యాయమైన సమస్యల పరిష్కారానికి ధర్నా చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. మత్స్యకారులకు మొదట నుండి తెలుగుదేశం అండగా వుంటుందన్నారు. తక్షణం జెట్టీ నిర్మాణం చేపట్టడంతో పాటు మత్స్యకారులకు ఇవ్వాల్సిన ప్యాకేజీలు వెంటనే అందించాలని కోరారు. మాజీ ఎంపిపి వినోద్‌రాజు, మండల శాఖ అధ్యక్షుడు అమలకంటి అబద్దం, టిడిపి నాయకులు నల్లపరాజు వెంకటరాజు, పి సూర్యనారాయణ గ్రామ సర్పంచ్ మైలపల్లి శ్రీను, కారే కృష్ణ పాల్గొన్నారు.

జివిఎంసి స్థాయీ సంఘంలో 44 అంశాలు ఆమోదం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : జివిఎంసి స్థాయీ సంఘ సమావేశం శుక్రవారం స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్ గొలగాని హరి వెంకటి కుమారి అధ్యక్షతన జివిఎంసి స్థాయీ సంఘ సమావేశ మందిరంలో జరిగింది. స్థాయీ సంఘం అంశాలలో 45 అంశాలను పొందుపరచగా అందులో 8వ అంశం రెవిన్యూకి సంబంధించినది వాయిదా పడిందని, నగర పరిధిలో ప్రజలకు సెంటు స్థలాన్ని కేటాయించడానికి సాఫ్ట్‌వేర్ సహాయం అందించిన సంస్థకు రూ.37.73 లక్షల చెల్లింపునకు ఆమోదం లభించిందని చైర్‌పర్సన్ తెలిపారు.

పాత నగరం పోస్ట్ ఆఫీస్ థామ్సన్ వీధిలో షాదీ ఖానా మరమ్మతులకు మైనార్టీ శాఖ యాభై లక్షలు నిధులు మంజూరు చేసిందని, ఆ మొత్తం సరిపోనందున జివిఎంసి నిధుల నుంచి రూ.49.98 లక్షలు కేటాయింపునకు ఆమోదం తెలిపామని అన్నారు. ఆరో అంశం మధురవాడ మార్కెట్, వారపు సంత ఆశీలు వసూలుకు సంబంధించి వచ్చే ఏడాది మార్చి 31 వరకూ రూ.7 లక్షల 11 వేలకు ఆమోదించామన్నారు. 14 అంశం నుంచి 45వ అంశం వరకు ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించి జివిఎంసి పరిధిలో వివిధ అభివృద్ధి పనుల కోసం స్థాయీ సంఘంలో చర్చించి ఆమోదం తెలిపామన్నారు. ఈ స్థాయీ సంఘ సమావేశంలో సభ్యులతోపాటు అదనపు కమిషనర్ డాక్టర్ వి.సన్యాసిరావు, ప్రధాన వైద్యాధికారి శాస్త్రి, కార్యదర్శి నన్నయ్య, ఎగ్జామ్‌రాఫ్ అకౌంట్స్ పి.వాసుదేవరెడ్డి, డిసి రెవెన్యూ ఫణిరాం, పిడిఐసిడి పప్పు నాయుడు పాల్గొన్నారు.

ఎకరాకు రూ.25వేలు పరిహారం చెల్లించాలి

నిబంధనల పేరుతో రైతులకు అన్యాయం చేయొద్దు : ఏపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి అప్పలరాజు

డిటి నీరజకు వినతిపత్రం అందజేస్తున్న అప్పలరాజు రైతులు

ప్రజాశక్తి -నక్కపల్లి : మాండూస్ తుఫాన్ కారణంగా పంటలు నష్టపోయిన వరి సాగు, కౌలు రైతులకు ఎకరాకు రూ.25 వేలు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని ఎపి రైతు సంఘం అనకాపల్లి జిల్లా కార్యదర్శి ఎం.అప్పలరాజు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో డిటి నీరజకు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పంట చేతికొచ్చే సమయంలో మాండూస్ తుఫాన్ అన్నదాతలకు తీవ్ర నష్టాన్ని మిగిల్చిందన్నారు. పంటనష్టాలపై రెవెన్యూ, వ్యవసాయ శాఖల అధికారుల క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నష్టాన్ని నమోదు చేసి, బాధిత రైతులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించే చర్యలు చేపట్టాలన్నారు. కోసిన వరి పనలకు జరిగిన నష్టానికి పరిహారం ఇవ్వబోమంటూ ప్రభుత్వ మార్గదర్శకాలపై రైతులు ఆవేదన చెందుతున్నారని, ఈ నిబంధనను సడలించాలని కోరారు. తుపాన్ ప్రభావంతో కోసిన వరి పనలు తడిసి, మునిగి ధాన్యం మొలకలెత్తి ఎక్కువ నష్టం జరుగుతుందన్న విషయాన్ని అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలన్నారు. 33 శాతానికి పైగా పంటకు నష్టం జరిగితేనే నష్టపరిహారం చెల్లిస్తామని వ్యవసాయ అధికారులు ప్రకటించారని ఇది చాలా అన్యాయమైన నిబంధన అని దీన్ని వెంటనే రద్దు చేయాలని కోరారు. తుఫాను పోయి నాలుగు రోజులు అవుతున్న వ్యవసాయ ,రెవెన్యూ అధికారులు పంట నష్టాలను క్షేత్రస్థాయిలో పరిశీలించడం లేదన్నారు. తడిసి, రంగు మారిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరారు. లేనిపోని నిబంధనలతో పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందకుండా చేసే చర్యలను విడనాడాలని కోరారు..నిబంధనల పేరుతో నష్టపోయిన రైతులకు అన్యాయం చేయవద్దన్నారు. రైతులు బి.రాము, బి.కన్నయ్య, ఎం.జాన్, పి.వీరన్న, పి.వెంకన్న అందజేశారు..